ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
ఆదివారం, 20 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 111
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM




## వివాహేతర సంబంధం నేరం కాదు..

### ఢిల్లీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్19(సాక్ష్యం): వివాహేతర సంబంధాన్ని నేరంగా చూడాల్సిన అవసరం లేదని, అది నైతికతకు సంబంధించిన అంశమంటూ గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ ఓ వ్యక్తి భార్య ప్రియుడికి ఢిల్లీ హైకోర్టు విముక్తి కలిగించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందని,

మిగతా 2 లో..



## నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం భావోద్వేగానికి గురైన హరీష్‌రావు

సిద్దిపేట,ఏప్రిల్19(సాక్ష్యం): ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు

మిగతా 2 లో..




# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్
- జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ బిజీ బిజీ..
- తెలంగాణకు భారీ పెట్టుబడుల వరద

"జపాన్ పారిశ్రామికవేత్తలందరికి తెలంగాణ రాష్ట్రం హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ. మేము 'తెలంగాణ రైజింగ్' నినాదంతో ముందుకు సాగుతున్నాం," అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే టోక్యో నగరం నుంచి ఎంతో నేర్చుకున్నానని, హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో మోడల్ ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన పాలన విధానాలు తమ ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, టెక్స్‌టైల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ కంపెనీలను ఆహ్వానించారు.

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ–పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ–, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి..

మిగతా 2 లో..

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

- ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ
- కొనుగోలుపై కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్




హైదరాబాద్,ఏప్రిల్19 ): ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు– చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల

మిగతా 2 లో..

# అందుబాటులోకి కొత్త టెక్నాలజీ

- ఫైర్ ఫైటర్ రోబో కిట్లు కలిగిన వాహనాల సృష్టి
- అగ్నిప్రమాదాల నివారణకు రూపకల్పన



హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): అగ్నిప్రమాదాలు నివారించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ దూకుడు మీద పనిచేస్తుంది. ఈ క్రమంలోనే ప్రమాద సమయాల్లో బాధితులను రక్షించేందుకు, ప్రమాద స్థాయిని నివారించేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఫైర్ ఫైటర్ రోబో, కిట్లు కలిగిన వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫైర్ ఫైటర్ రోబో బాధితులను రక్షించడంతో పాటు, ప్రమాద స్థాయిని నివారించేందుకు ఉపయోగపడుతాయి. ఏవైనా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ముందుండి పోరాడేది ఫైర్ ఫైటర్స్.. రెస్క్యూ చేస్తున్న సందర్భాల్లో వారు గాయాలపాలవడం, అనారోగ్య సమస్యలు ఎదుర్కోవడం చూస్తుంటాం%౯ % అయితే ఈ ప్రమాదాల నుంచి ఫైర్ ఫైటర్స్ కి ఉపశమనం కలిగించేందుకే ప్రభుత్వం ఫైర్ ఫైటర్ రోబోలను, అన్ని రకాల కిట్లు కలిగిన వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ కి అనుకున్న నిధులు కేటాయించడంతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. సుమారు రూ. 6కోట్ల నిధులతో ఫ్రాన్స్ నుండి ఫైర్ ఫైటర్ రోబోను వాహనాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇదే కాకుండా అత్యాధునిక టెక్నికల్ టూల్ కిట్స్ కలిగిన

మిగతా 3 లో..



## తెలంగాణలో మొదటి శివంగి టీమ్..!

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో మరో వినూత్న కార్యక్రమానికిీ శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకతతో "టీం శివంగి" అనే పేరుతో ఒక మహిళా కమాండో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ధ్యేయంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ టీమ్‌ను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్న ఆశయంతో నిర్మల్ ఎస్పీ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం అన్నారు. ఇటీవల మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను శివంగి టీమ్ ఎంత కృషి చేసి కనుగొన్నదీ, వారి చొరవ, ధైర్యసాహసాలు అభినందనీయమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ విధంగా శివంగి టీమ్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ కష్టం అనుకోకుండా, ఆసక్తితో చేయాలని మంత్రి సీతక్క సూచించారు.రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా లేని విధంగా, మహిళలు పురుషులతో సమానంగా ముందుకు

మిగతా 2 లో..

# మరోమారు హైడ్రా దూకుడు

### ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత

- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు
- విలువైన ప్రభుత్వ భూముల స్వాధీనం!
- నార్నే ఎస్టేట్స్ స్థలం స్వాధీనం
- ఇంజాపూర్‌లో ఐస్ క్రీమ్ కంపెనీ కూల్చివేత
- వసంత ప్రాజెక్టు స్థలం స్వాధీనం



హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను

మిగతా 3 లో..

## జేఈఈ మెయిన్స్ పరీక్షలో గురుకుల విద్యార్థుల హవా

### అడ్వాన్స్‌కు అర్హత సాధించిన 525మంది విద్యార్థులు

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు జేఈఈ ఫలితాల్లో తమ సత్తా చాటారు. జేఈఈ మెయిన్స్ 2025లో గురుకులాలకు చెందిన 525 మంది విద్యార్థులు 61 పర్సెంటైల్ కంటే అధికంగా మార్కులు సాధించి అడ్వాన్స్ కు అర్హత సాధించారని గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి వెల్లడించారు. గురుకుల పాఠశాలల చరిత్రలోనే తొలిసారి ఇంత మంది ఎంపికయ్యారని ఆమె పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ప్రైవేటు కోచింగ్ సంస్థలకు ధీటుగా తమ విద్యార్థులకు జేఈఈ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జేఈఈ 2025 మెయిన్స్‌లో జనవరి,

మిగతా 2 లో..

## ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): తెలంగాణలో ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు వెల్లడిస్తారని విద్యాశాఖ తెలిపింది. గత నెల 5 నుంచి 25 వరకు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షిదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు–తో ప్రపంచంతోనే మనం




పోటీ– పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జపాన్ రాజధాని టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన భారత్ – జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ రోడ్‌షోలో.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలంగాణ అధికార బృందం జపాన్ పారిశ్రామిక వేత్తలకు వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. నిన్న 11 వేల 62 కోట్ల పెట్టుబడులకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. ఎన్‌టీటీ డేటా, నెయిసా జాయింట్‌గా 10 వేల 500 కోట్లు, తొషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10 వేల 500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఎంవోయూ కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బాజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడుల ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు ఇన్వెస్ట్‌మెంట్స్‌ను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25 వేల జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్నది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ– ఫస్ట్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా ఉండనుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది.టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ డేటా.. ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో లక్షా 93 వేల మంది ఉద్యోగులతో.. ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్‌ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది. తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అగ్రిమెంట్ ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది.వీటితోపాటు పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతోపాటు ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ.. ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనున్నది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి




మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణలో మొదటి శివంగి టీమ్..!

మొదటిపేజీ తరువాయి..

రావాలన్న సంకల్పంతో, ఎంపిక చేసిన మహిళలకు 45 రోజుల కఠోర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలోని త్రివిధ దళాలలో ఉన్న స్పెషల్ కమాండో ఫోర్సులు, ఆర్మీ కమాండోలు, నేవీలో మార్కోస్, అలాగే ఎన్‌ఎస్జీ, ఎస్‌పీజీ వంటి అత్యుత్తమ బలగాలు, మన రాష్ట్రంలో గ్రేహౌండ్స్ బలగాలు పనిచేస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు మహిళ కమాండోలు ఏ రాష్ట్రంలో లేరని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వినూత్న ఆలోచనలతో ‘టీం శివంగి’ని తయారు చేయడం జరిగిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ఈ టీమ్‌కు అధునాతన ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. వాటిని వినూత్న రీతిలో వాడేలా తీర్చిదిద్దారు. తెలంగాణ పోలీసులలో అత్యాధునిక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, జిల్లా స్థాయిలో పరిచయం చేశారు. ఈ టీమ్‌ను పురుష పోలీసు కానిస్టేబుల్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దినట్టు ఆమె తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, రన్నింగ్ రేసులు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్రాలు, పేలుడు పదార్థాల వినియోగం, అన్ని రకాల ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలపై ఫైరింగ్, ఆయుధాల నిర్వహణ, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేషన్, ఆకస్మిక వ్యూహాలు రూపొందించడం, శత్రు కదలికలు అంచనా వేయడం, అడవిలో సంకేతాలను అర్థం చేసుకోవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడులు, ఎదురు దాడులపై శిక్షణ అందించారు.అంతేకాకుండా, ఒక్కొక్కరిని ఒక్కో విభాగంలో నిపుణులుగా తీర్చిదిద్దారు. కొంతమందికి యుద్ధ తంత్రాలపై, మరికొంతమందికి ఫీల్డ్ సిగ్నల్స్, ఇంకొంతమందికి ఫైరింగ్, మరో వర్గానికి నిఘా వ్యవస్థలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరందరినీ ఒక సమర్థవంతమైన స్పెషల్ టీమ్‌గా రూపొందించి, జిల్లా పోలీసు వ్యవస్థలోకి సమర్థంగా ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగం ద్వారా మహిళా భద్రత, సామర్థ్యాలు, సమానతకు కొత్త దిశగా అడుగులు పడుతున్నారు. “టీం శివంగి” రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలిచే అవకాశముంది.

# జేఈఈ మెయిన్స్ పరీక్షలో గురుకుల విద్యార్థుల హవా

మొదటిపేజీ తరువాయి..

ఏప్రిల్‌లో రెండు విడతల్లో జరిగిన పరీక్షల్లో 90 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 40మంది, 80 ఆపై పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు 164 మంది ఉన్నారని వివరించారు. గౌలిదొడ్డి బాలుర కళాశాలకు చెందిన ఆర్.మణి దీప్ 99.03, కె. చరణ్ తేజ్ 98.30, రామ్ చరణ్ తేజ 98.08, అలాగే బాలికల కళాశాల విద్యార్థినిలు బి.తేజస్విని 98.27, షేక్ పేట గురుకులానికి చెందిన టి. అఫ్రయాం 97.87, నల్గొండ జిల్లా జీవీ గూడెం కళాశాలకు చెందిన కె.కీర్తన 96 .71 పర్సెంటైల్‌లను సాధించి ముందంజలో ఉన్నారని గురుకులాల కార్యదర్శి వివరించారు.ర్యాంకులు సాధించిన వారిలో నిరుపేద దళిత, రోజు కూలి, పారిశుధ్య కార్మికులు, దినసరి కూలీలకు చెందిన పిల్లలే ఉండడం మరో విశేషం. ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషి చేసిన సిబ్బందిని, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం అర్ధరాత్రి విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్- 80.383, ఓబీసీ–79.431, ఎస్సీ–61.15, ఎస్టీ–47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారికి మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత లభిస్తుంది.

# నటి జాన్వీకపూర్ ఆసక్తికర కామెంట్స్

ముంబై,ఏప్రిల్19(సాక్ష్యం):
అందాల భామ జాన్వీకపూర్ సినిమాల్లో దూసుకుపోతోంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్ గా చేస్తూ వరుస హిట్లు అందుకుంటోంది. ఆమె సినిమాల్లో స్టార్ గా ఉంటూనే.. చాలా విషయాలపై కౌంటర్లు వేస్తూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు సొసైటీలో జరిగే విషయాలపై స్పందిస్తుంది. తాజాగా పీరియడ్స్ పెయిన్ పై మాట్లాడింది. 'అమ్మాయిల పీరియడ్స్ బాధను చాలా మంది అర్థం చేసుకోరు. అదేదో చిన్న విషయం అన్నట్టే మాట్లాడుతారు. నాకు పీరియడ్స్ టైమ్ లో మూడ్ సింగ్స్ వేరేలా ఉంటాయి. అందుకే నేను మాట్లాడే విధానాన్ని బట్టి చాలా మంది ఇది నీకు ఆ సమయమా అని అడుగుతారు అంటూ తెలిపింది.అమ్మాయిల పీరియడ్స్ పెయిన్ చాలా బాధగా ఉంటుంది. దాన్ని కొందరు చులకనగా చూస్తారు. ఒకవేళ అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ బాధను తట్టుకోలేరు. అప్పుడు మా బాధ ఏంటి అనేది వారికి అర్థం అవుతుంది. అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే కచ్చితంగా అణు యుద్ధాలే జరిగేవి' అంటూ జాన్వీ షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. గతంలో కూడా అబ్బాయిలపై ఇలాంటి కామెంట్లే చేసింది జాన్వీ.. హీరోయిన్ అంటే కేవలం సినిమాలే చేస్తే సరిపోదని.. సొసైటీ–లో జరిగే విషయాలపై స్పందించాలి అంటూ చెప్తోంది జాన్వీకపూర్. ప్రస్తుతం రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.

# వివాహేతర సంబంధం నేరం కాదు..

మొదటిపేజీ తరువాయి..

ఓ హోటల్‌లో వారిద్దరూ శారీరకంగా దగ్గరయ్యారని మహిళ భర్త ఆరోపిస్తూ కోర్టుకెక్కాడు. ఈ కేసులో మేజిస్ట్రేట్ కోర్టు ప్రియుడిని విడిచిపెట్టేసింది. దీంతో బాధిత భర్త సెషన్స్ కోర్టును ఆశ్రయించాడు. వాదనలు విన్న కోర్టు ప్రియుడికి సమన్లు పంపింది. దీనిని అతడు ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశాడు. అక్కడ కూడా అతడికి అనుకూలంగానే తీర్పు వచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యను భర్త ఆస్తిగా పరిగణించే మహాభారత కాలం నాటి భావజాలానికి కాలం చెల్లిందని పేర్కొంది. వివాహేతర సంబంధం నేరమంటూ ఐపీసీ 497 సెక్షన్ ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగబద్ధం కాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ ఉటంకించారు. వివాహేతర సంబంధం నైతికతకు సంబంధించిన అంశమని, దానిని నేరంగా చూడటం సరికాదని స్పష్టం చేస్తూ భార్య ప్రియుడికి ఈ కేసు నుంచి విముక్తి కల్పించారు.

# నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే



ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. మొదటగా ఏప్రిల్ 20వ తేదీన పరీక్ష ఫలితాలు విడుదల చేస్తారు అన్నారు. అయితే కొన్ని కారణాల నేపథ్యంలో ఏప్రిల్ 22వ తేదీ పరీక్షా ఫలితాలు విడుదల చేయనున్నారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు విడుదల చేయనున్నారు. దీనికి మీరు హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు. అధికారిక వెబ్‌సైటులోని హోం పేజీలో ‘టీఎస్ ఇంటర్మీడియట్ రిజల్ట్స్ 2025’ లింక్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మొదటి సంవత్సరం లేదా రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాలు అనే లింక్ ఉంటుంది. అది జనరల్ /ఒకేషనల్ అని ఎంపిక చేసుకోవాలి. టీఎస్ ఇంటర్ రిజల్ట్ విండో ఓపెన్ అవుతుంది. మీ హాల్ టికెట్ నెంబర్ పుట్టిన తేదీ ఆధారంగా పరీక్ష ఫలితాలను పొందవచ్చు. తెలంగాణ ఇంటర్ పరీక్షలకు 9.96 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఎగ్జామ్స్ మార్చి 5వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించారు. రెండో సంవత్సరం పరీక్షలు మార్చి 6 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక 2024లో ఏప్రిల్ 24వ తేదీ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. 2023లో మే 9, 2022లో జూన్ 28 తేదీల్లో పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. అయితే ఇంటర్ పరీక్షల పాస్ అవ్వడానికి ప్రతి సబ్జెక్టులో 35% మార్కులు స్కోర్ చేసి ఉండాలి.

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

### మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
### ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
### సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

## నిమ్స్ అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): హైదరాబాద్ నిమ్స్(నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎమర్జెన్సీ విభాగం ఉన్న భవనం ఐదో అంతస్థులో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు.మంటలు అంటుకున్న ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టం గురించి ఇంకా అంచనా వేయాల్సి ఉంది. లిఫ్ట్ పక్కన ఉన్న ప్యానల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ వచ్చి మంటలు అంటుకున్నాయని ప్రాథమికంగా గుర్తించారు. అక్కడ వార్డులు కాకుండా ఆడిటోరియం ఉండడంతో రోగులకు ఎలాంటి ఇబ్బంది కాలేదని వైద్యులు తెలిపారు. అయితే నిమ్స్ ఆసుపత్రిలో మంటలు అంటుకున్నాయన్న సమాచారంతో ఎమర్జెన్సీ విభాగంతో పాటు, ఇతర బ్లాక్‌లలో రోగులు, వారి సహాయకులు భయాందోళనకు గురయ్యారు.

అగ్ని ప్రమాద ఘటనపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప స్పందించారు. ఐదో ఫ్లోర్ ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్ వల్ల చిన్న అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. ముందు జాగ్రత్తగా నాలుగో అంతస్తులో కావాలని కరెంట్ ఆపేశామని ప్రకటించారు. నాలుగో ఫ్లోర్‌లోని రోగుల్ని వేరే వార్డుకి షిఫ్ట్ చేస్తున్నామని, ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరని బీరప్ప తెలిపారు. నిమ్స్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం ఘటనలో పెనుముప్పు తప్పింది. అగ్నిప్రమాదం జరిగిన పక్కగదిలో భారీగా టపాసులున్నాయి. ఆస్పత్రిలో టపాసులు నిల్వ చేయడంపై అధికారులు నివ్వెరపోయారు. మంటలు పక్కగదికి వ్యాపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. టపాసులకు మంటలు అంటుకుంటే ప్రమాద తీవ్రత పెరిగి ఉండేదని సిబ్బంది చెబుతున్నారు. నిమ్స్ ఆస్పత్రిలోకి టపాసులు ఎవరు తెచ్చారనే కోణంలో విచారణ చేస్తున్నారు.

## గుజరాత్‌లో బీజేపీని ఓడించి తీరుతాం

**కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం**
**మా వ్యూహాలు మాకున్నాయి**
**విపక్ష నేత రాహుల్ గాంధీ**

అహ్మదాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

### ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

**మొదటిపేజీ తరువాయి..**

హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాథుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత ఖరీదైన ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేసిన వారు ఎంత పెద్దలైనా వదిలి పెట్టలేదు. మూడు ప్రాంతాల్లో నిర్వహించిన కూల్చివేతల్లో దాదాపు ఆరు వేల కోట్ల రూపాయల విలువైన భూముల్ని స్వాధీనం చేసుకుంది. ఆయా భూముల్ని హైడ్రా బోర్డులు కూడా పాతారు. హఫీజ్ పేటలో ఉన్న 17 ఎకరాలను టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని హైడ్రా గుర్తించింది. ఆక్రమణలు తొలగించి బోర్డు ప టట్టారు. ఈ పదిహేడు ఎకరాల విలువ రెండు వేల కోట్లకుపైగా ఉటుందని అంచనా. 2005లోనే తాము ఈ భూమిని కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. ఈ ల్యాండ్ పై ఎలాంటి అభ్యంతరాలు లేవని రంగారెడ్డి కలెక్టర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లుగా కృష్ణప్రసాద్ చెబుతున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాత్రం హాఫీజ్ పేట సర్వేనెంబర్ 79/1 పూర్తి అక్రమం అని చెబుతున్నారు. ఆ భూమి మొత్తం ప్రభుత్వానిదేనని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హైడ్రా ఎంక్వైరీలో అది ప్రభుత్వ భూమి అనితేలిందన్నారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ ఉన్నా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు.మరో వైపు జూబ్లీహిల్స్‌లోని రూ.3,900 కోట్ల ప్రభుత్వ భూమిని బాలుడి లేఖ ద్వారా హైడ్రా కబ్జా కాకుండా కాపాడిది. %జీ=జ% కన్వెన్షన్ సెంటర్ సమీపంలోని బహిరంగ స్థలంలో అకస్మాత్తుగా అక్కడ కంచెలు వేసేశారు. నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఓ బాలుడు హైడ్రాకు లేఖ రాశాడు. హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ఆ భూమి రికార్డులను పరిశీలించారు. ఆ భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదని, ప్రస్తుతం చట్టపరమైన వివాదంలో ఉందని గుర్తించారు. ల్యాండ్ గ్రాబింగ్ కేసున్నట్టు అక్కడ బోర్డులుంటుండగానే.. మరోవైపు అక్కడ ప్లాట్ల కొనుగోలుకు సంప్రదించాల్సిన ఫోను నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేసింది నార్నే ఎస్టేట్స్ సంస్థ. అనుమతిలేని లే ఔట్‌తో రహదారులు నిర్మిస్తూ.. ప్లాట్లు అమ్మకాలు చేపట్టిన ఆక్రమణదారులు రెచ్చిపోయారు. హైడ్రా అధికారులు. ఆక్రమించుకున్న వారిపై కేసులు పెట్టారు. అదే సమయంలో వనస్థలిపురం పరిధిలోని ఇంజాపూర్ లో పలు కాలనీలకు వెళ్లే రోడ్డును స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ ఆక్రమించిందని ఫిర్యాదులువచ్చాయి. స్థానికుల ఫిర్యాదుతో అక్రమాలను నేలమట్టం చేసి 8 కాలనీలకు దారి కల్పించింది హైడ్రా. హైడ్రా జిందాబాద్ అంటూ స్థానికులు స్వీట్లు పంచుకున్నారు.



## గాజాపై బాంబుదాడి.. 70మంది పాలస్తీనియన్ల మృతి

గాజా,ఏప్రిల్19(సాక్ష్యం): ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల పాలస్తీనా ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు-కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతిధి తెలిపారు.



## సమతుల ఆహారం.. వ్యాయామం

హైదరాబాద్,ఏప్రిల్19(సాక్ష్యం): సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# అందుబాటులోకి కొత్త టెక్నాలజీ

**మొదటిపేజీ తరువాయి..**

రెస్క్యూ టెండర్ వాహనాన్ని కూడా కొనుగోలు చేసింది. ఈ అదుతానత రెస్క్యూ కిట్లు కలిగిన ప్రమాద సమయాల్లో ఫైర్ ఫైటర్స్‌కు ఇబ్బందులు లేకుండా నివారణ చర్యలు చేపట్టడానికి తోల్పడుతుందిఫ్రాన్స్‌కు చెందిన షార్క్ రోబోటిక్స్ సంస్థ ఈ ఫైటర్ రోబో మోడల్ ను అభివృద్ధి చేసింది. థర్మల్ ఇమేజింగ్, రిమోట్ ఆపరేషన్ సామర్థ్యాలతో కూడిన ఫైటర్ రోబో 900ళీ%జ, 1000ళీజ% వరకు ఉష్ణోగ్రతలను తట్టుకోగలకు. అంతే కాకుండా తీవ్రమైన పరిస్థితులను కూడా ఇది ఎదుర్కోగలదు. దీని



దృఢమైన నిర్మాణం పేలుళ్లు, కూలిపోయే నిర్మాణాల వంటి ప్రదేశాల్లోకి వెళ్లి అక్కడ చిక్కుకున్న వారిని రక్షించేందుకు వీలు కలిగిస్తుంది. ఇది నిమిషానికి 2వేల లీటర్ల నీటి మానిటర్‌ను అందిస్తుంది. ఇది ఫోమ్‌ను కూడా విడుదల చేయగలదు. ఈ ఫైర్ రోబో.. రెండు ఆన్‌బోర్డ్ కెమెరాలను కలిగి ఉంది. వాటిలో ఒకటి థర్మల్ రిమోట్ నావిగేషన్, ఇది అగ్ని హాట్‌స్పాట్‌లను గుర్తించడానికి పనిచేస్తోంది. ఈ రోబోట్ 500 కేజీల లోడ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో భారీ వస్తువులను తరలించడానికి ఉపయోగపడుతుంది. ఈ రోబోట్‌లో అత్యాదునిక బ్యాటరీలు ఏర్పాడు చేయబడ్డాయి. ఇది డౌన్‌టైమ్ లేకుండా ఎక్కువ కాలం పాటు నిరంతరాయంగా పనిచేసేందుకు ఉపయోగపడుతుంది. ఈ రోబోట్ బ్యాటరీలను మార్చడం ద్వారా రోజుల తరబడి పనిచేయగలదు.అయితే రెస్క్యూ టెండర్ వాహనం ఇవ్వాల్టి నుండి అందుబాటులో ఉండగా, ఈ ఫైర్ ఫైటర్ రోబో ఇంకా అందుబాటులోకి రాలేదు. దీన్ని త్వరలో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ అందుబాటులోకి తీసుకురానుంది. ఫైర్ ఫైటర్ రోబోకు సంబంధించిన ఆపరేటర్స్ ఇంకా పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకోలేదు..ఈ రోబోట్ ఏలా ఆపరేట్ చేయాలో పూర్తి స్థాయిలో శిక్షణ పొందాక దీన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ ఆలోచిస్తోంది. ఈ ఫైటర్ రోబో అందుబాటులోకి వస్తే ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చెల్ జిల్లాల్లో జరిగే అగ్నిప్రమాద చర్యలకు ఉపయోగించనుంది తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్


**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
ప్లాట్ నెం. 28, బ్రహ్మరాంబిక కాలనీ, బీరంగూడ, ఆర్ సి పురం, హైదరాబాద్-502032,
ఫోన్ నెం. 08455-280777. ఇ-మెయిల్: ramchandrapura@canfinhomes.com,
వెబ్‌సైట్: wwww.cafinhomes.com, CIN: L85110KA1987PLC008699

**ప్రకటన**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మల్లంపేట గ్రామంలో ఉన్న స్వాతి హైట్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 "స్థిరాస్తి అమ్మకం" వేలం కోసం 19-03-2025 ప్రచురించబడిన నాటి అమ్మకం నోటీసు ప్రకటనను **21-04-2025**న **ఉదయం 11.30 గంటలకు** రుణగ్రహీతకు సంబంధించి **1) శ్రీ దండు రాంబాబు 2) శ్రీమతి దండు విజయ కుమారి** పరిపాలనా కారణాల వల్ల తక్షణమే ఉపసంహరించబడ్డారు.

తేది: 20.04.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: రామచంద్రాపురం — కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

క్రింద సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయినందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12)తో చదవబడిన రూల్ 9 క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని నోటీసును స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించాలని **డిమాండ్ నోటీసు** జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు అతనికి/ఆమెకు *[యాక్ట్], రూల్ 9తో చదవబడిన సెక్షన్ 13(4) క్రింద అందజేయబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధరణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధరణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరించడం జరుగుతుంది మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు సంబంధిత ప్రతి ఆస్తికి క్రింద పేర్కొన్న విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నంబర్/బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | మర్రి లక్ష్మి, మర్రి గణేష్ మర్రి సంపత్ /MHL01090014320/ కరీంనగర్ | జననగర్ల రెవెన్యూ గ్రామం, అడ్డగుంటపల్లి మెయిన్ రోడ్, గోదావరిఖని, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా, పి0. గోదావరిఖని, తెలంగాణ, పిన్: 505209 ఇం.నం. 18-2-99, ప్లింత్ ఏరియా 403.23 Sft, మొత్తం ప్లింత్ ఏరియా 229.36 చదరపు గజాలు, తూర్పు-పోచమ్మ ఆలయం, పశ్చిమ-30 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం-మర్రి లింగయ్య యొక్క ఓపెన్ ప్లేస్, ఉత్తరం-డి. మొండే రావు ఇంటి నెం. 18-2-98 & కొమిరెనేని శ్రీహరి రావు యొక్క ఇంటి నం. 18-2-96. | 17-01-2025 & రూ. 522525/- | 15-04-2025 |
| 2 | అరికెల శేఖర్, లక్ష్మి అరికెల సంగం వినోద్ /NHL01110017280/ తిరుమల టాలీస్ × రోడ్ | భీమ్‌గల్ మండలంలోని దేవక్కపేట గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల దగ్గర, భీమ్‌గల్, పి.ఓ. దేవక్కపేట బి.ఓ., జిల్లా-నిజామాబాద్, తెలంగాణ, పిన్: 503307 భూమి విస్తీర్ణం 177.24 చదరపు గజాలు, భవన విస్తీర్ణం 335.25 చదరపు అడుగులు, జి.పి.నం: 1-190, ని కలిగి ఉన్న ఆర్‌సిసి రూఫ్ హౌస్. తూర్పు-జి.పి. రోడ్డు, పడమర- ఎం పరంగి బహిరంగ స్థలం, దక్షిణం-బి. లక్ష్మి ఓపెన్ ప్లేస్, ఉత్తర-ఎం. రామ్ రెడ్డి ఓపెన్ ప్లేస్ | 17-01-2025 & రూ.531160/- | 15-04-2025 |
| 3 | ఆడెపు వెంకట లక్ష్మి ఆడెపు అరున్ ప్రసాద్ /MHL01090016412/ కరీంనగర్ | పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, పి.ఓ. విట్టలనగర్ SO, గోదావరిఖని, విట్టల్ నగర్, తెలంగాణ, పిన్: 505214. హెచ్. నెం. 9-6-117, (పిటిన్ నెం. 1104022638) వైశాల్యం 80.00 చదరపు గజాలు లేదా 66.96 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, Acc షీట్ల రూఫ్ పైకప్పు ఉన్న ఇల్లు 581.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో తూర్పు-ప్రస్తుత రోడ్డు, పడమర-హెచ్. నెం. 9-6-118 ఆఫ్ ఎం సంపత్, దక్షిణం-హెచ్. నం. 9-6-116/1 ఆఫ్ బి రమణ, ఉత్తరం-హెచ్. నం. 9-6-119 ఆఫ్ పి నారాయణ | 17-01-2025 & రూ.512674/- | 15-04-2025 |
| 4 | దొన్నురపు నవనీత దొన్నురపు శ్రీకాంత్ /MHL01090016410/ కరీంనగర్ | రాజన్న సిరిసిల్ల జిల్లా, పి.ఓ. సిరిసిల్ల, కరీంనగర్, సిరిసిల్ల టౌన్ మరియు మండలం, తెలంగాణ, పిన్: 505301 వద్ద బి వై నగర్, ఎం.సి.హెచ్.నం.12-1-60(పార్ట్)కు చెందిన ఓపెన్ ప్లేస్ ఏరియా 102.55 చ.గజాలు లేదా 85.74 చ.మీటర్లు అవుట్ ఆఫ్ మొత్తం ఏరియా 153.10. చ.గజాలు ప్లింత్ ఏరియా 182 చ.అడుగులు మొత్తం ప్లింత్ ఏరియా 364 చ.అ.. తూర్పు- ఎ నరేందర్ ఇల్లు, పడమర- చిన్నయ్య సార్ ఓపెన్ ప్లేస్, దక్షిణం-మిగిలిన (ఇంటి. నం. 12-1-60) డి శివ బహిరంగ స్థలం మరియు 24-0 వైడ్ రోడ్, ఉత్తరం-ఎ మొరలి ఇల్లు | 17-01-2025 & రూ.717773/- | 15-04-2025 |
| 5 | దొన్నురపు నవనీత దొన్నురపు శ్రీకాంత్ /MHL01090011010/ కరీంనగర్ | సుందరగిరి గ్రామం, చిగురుమామిడి మండలం, కరీంనగర్ జిల్లా, అంబేద్కర్ విగ్రహం ఎదురుగా, పి.ఓ. సుందరగిరి, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505467 వద్ద ఇం.నం. 8 6/1లోని విస్తీర్ణం 260.00 చదరపు గజాలు లేదా 218.40 చ.మీటర్లు ప్లింత్ ఏరియా 320.00 చ.అడుగులు. తూర్పు- వంతడుపుల రాంబాబు ఓపెన్ ప్లేస్, పడమర- బెజ్జంకి తిరుమల ఇల్లు, దక్షిణం- వంతడుపుల ఎల్లయ్య అగ్రి ల్యాండ్, ఉత్తరం- హుస్నాబాద్ టు కరీంనగర్ వైపు రోడ్. | 17-01-2025 & రూ. 504934/- | 15-04-2025 |

తేది: 20 ఏప్రిల్ 2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

### బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

భువనేశ్వర్,ఏప్రిల్19(సాక్ష్యం): ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.


Bandhan Bank
Regional Office: Netaji Marg, Nr. Mithakhali Six Roads, Ellisbridge, Ahmedabad-6. Phone: +91-79-26421671-75

**భౌతికంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రకటన**

ఆర్థిక ఎసెట్స్ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ క్రింద మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని నిబంధన 3తో చదవవలసిన సెక్షన్ 13 (12) క్రింద కట్టబెట్టిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు సొమ్ము తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ ఇక్కడ తెలియజేసిన అకౌంట్‌పై పేర్కొన్న తేదీన రుణగ్రహీతలకు అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీచేసినట్లుగా ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రుణగ్రహీత ఈ సొమ్ము తిరిగిచెల్లించడంలో విఫలమైనందున, అకౌంట్‌పై పేర్కొన్న తేదీన సదరు నిబంధనల్లోని నిబంధన 8తో చదవవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని ఈ క్రింద సంతకం చేసిన వ్యక్తి భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రాపర్టీతో లావాదేవీలు జరపవద్దని సాధారణ ప్రజానీకాన్ని మరియు ప్రత్యేకించి రుణగ్రహీతను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు ప్రాపర్టీతో ఏవైనా లావాదేవీలు జరిపిన పక్షంలో ఈ సొమ్ము, వడ్డీ, వ్యయాలు మరియు వాటిపై అయిన చార్జీలను బ్యాంకుకు చెల్లించవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, అభిస్తున్న సమయంతో నిమిత్తం లేకుండా, చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) ప్రొవిజన్‌ల పట్ల శ్రద్ధపెట్టవలసిందిగా రుణగ్రహీతలను/మార్టగేటర్‌లను కోరడమైనది.

| రుణగ్రహీతలు, గ్యారంటార్ పేరు మరియు లోన్ అకౌంట్ నం. | తనఖాపెట్టిన ప్రాపర్టీ (సెక్యూర్డ్ ఎసెట్స్) విశదీకరణ | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనం నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి అవుట్‌స్టాండింగ్ ఉన్న సొమ్ము |
|---|---|---|---|---|
| షాలిని రేచెల్ గుంజా రాబిన్‌సన్ వేల్పుల 20003540000039 | ప్లాట్ నం. 145, సర్వే నం. 93/ఎ మరియు 93/ఇ, ఎం.ఎల్.ఆర్ కాలనీ, చెంగిచెర్ల గ్రామం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ చిరునామాలో ఉన్న స్థిరాస్తి మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి: ఉత్తరం: ప్లాట్ న. 144లో ఉన్న ఇల్లు, తూర్పు: 30' అడుగుల, రోడ్డు, పడమర: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి ఇల్లు | 06.06.2024 | 15.04.2025 | రూ. 90,72,645.34 |

స్థలం: హైదరాబాద్ — బంధన్ బ్యాంక్ లిమిటెడ్
తేది: 20/04/2025 — అధీకృత అధికారి

## ప్రజలకు త్రాగునీరు అందించడమే లక్ష్యం..

### వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పాయం...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 19 ,(సాక్ష్యం న్యూస్), ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం ఏరియాలో రూ .3 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఆయన ముఖ్యమంత్రిగా



పాల్గొని రిబ్బన్ కట్ చేసి భూమి పూజ నిర్వహించారు . అనంతరం మాట్లాడుతూ శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని ,మరి కొద్ది నెలలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నీటి బాధలు తప్పుతాయన్నారు .ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామని ,వాటర్ ట్యాంక్ కట్టడంలో నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నాణ్యతగా వాటర్ ట్యాంక్ పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ప్రజలు త్రాగునీరు సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ప్రజల కోరిక మేరకు వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్న ఆయనకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మణుగూరు తహసిల్దార్ రాఘవ రెడ్డి ,ఎంపీడీవో శ్రీనివాస రావు ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## డి.ఎం. డి.సి.ఎస్.ఓ.లో కంట్రోల్ రూం ఏర్పాటు

### టోల్ ఫ్రీ నెంబర్ 9347416178

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్): జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్



చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయడానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చనీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇటుకబట్టితో రోడ్డు ప్రమాదాలు

చందంపేట, ఏప్రిల్ 19 (సాక్ష్యం) : పోలేపల్లి నుండి పెద్ద మునిగల్ రోడ్డుకి వెళ్లే మార్గంలోనీ ఇసుక బావి దగ్గర ఇటుక బట్టినీ నిర్వహిస్తున్నారు.రోడ్డు పక్కనే ఉండడం కారణంగా ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహన దారులకు చాలా ఇబ్బంది కరంగా ఉన్నది.బాగా విదురుగాలులు వచ్చినప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇదే ప్రదేశంలో రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురయ్యి ఒక వ్యక్తి చనిపోవడం కూడా జరిగింది.ఈ సమస్య గురుంచి ఇటుక బట్టి యాజమాన్యంకి ఎన్ని సార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ఈ రహదారిలో వెళ్లే వాహన దారులు మొరపెట్టుకుంటున్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి: ఉత్తమ్ కుమార్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 19 ,(సాక్ష్యం న్యూస్ ), వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పూర్తి ఏర్పాటు చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు



శనివారం హైదరాబాదులోని సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పౌరసరఫరాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని,



నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్దిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి ,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉచ్చులు అమరిస్తే కఠిన చర్యలు తప్పవు

### వేటాడే వస్తువులు, ఉచ్చులు కలిగి ఉన్న వారు అటవీ శాఖలో అప్పజేప్పండి

ఏటూరునాగారం ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్) వేటగాళ్లకు అటవీ శాఖ అధికారులు మంచి అవకాశం ఇచ్చారు. వేటగాళ్లు తమ వద్ద ఉన్న వేటాడే వస్తువులు, ఉచ్చులు, భాణాలు, వేటాడడానికి వాడే ఏ పరికరాలను అయిన అటవీ శాఖలో తమంతట తాము స్వచ్చందంగా అప్పజేప్పితే వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాకుండా వారి పై ఏలాంటి చర్యలు తీసుకోవడం జరగదని వేటగాళ్లకు అటవీ శాఖ అధికారులు బహిరంగంగా విలేకరుల సమావేశంలో హామీ ఇచ్చారు. శనివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యలయ సమావేశ మందిరంలో అటవీ శాఖ దక్షిణ రేంజ్ అధికారి అబ్దుల్ రేహమాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లడుతూ.. అభయారణ్య, వన్యప్రాణి సంరక్షణలో భాగంగా ఏటూరునాగారం అభయారణ్య పరిదిలో గత కొంత కాలంగా మూమ్మరంగా తనికీలు నిర్వహించడం జరిగిందని ఈ తనికీలలో అటవీ ప్రాంతంలో వన్య ప్రాణులను వేటడం కోసం అమర్చిన ఉచ్చులను గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరిగిందని దీని వలన వన్య ప్రాణుల సంఖ్య



పెరిగినట్లుగా అటవీ శాఖ రేంజ్ అధికారి తెలిపారు. రాయబంధం,ఐలాపూర్,మల్యాల,కొండాయి,కొమురం భీం నగర్, రేగుల గూడెం, చింతలపాడు,దొడ్ల, శాపల్లి వంటి గ్రామాలలో తనికీలు నిర్వహించి వేటగాళ్ల వద్ద నుండి వన్యప్రాణులను వేటడడానికి వాడే భాణాలు, బరిశేలు, తదితర వేటాడే వస్తువులను స్వాధీనం చేసుకొవడం జరిగిందన్నారు. వేటగాళ్లు వేటడడానికి వాడే వస్తువులను షాపుల వద్ద కొంటున్నారని, ఏవరైన అవసరానికి మించి ఏక్కువ మోతాదులో విద్యుత్ తీగలు, ఇనుప తీగలు షాపుల వద్ద కొనుగోలు చేస్తే వారి అధార్ కార్డ్ తీసుకుని మాత్రమే వారికి విక్రయించాలని అలా చేయని యేడల వేటగాళ్లు పట్టుబడిన సమయంలో విచారణలో వారి పేరు



వస్తే వారిపైన వన్యప్రాణి సంరక్షణ 1972 చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతే కాకుండా వేటగాళ్లు తమ వద్ద ఉన్న వేటాడే వస్తువులను స్వచ్చందంగా అటవీ శాఖలో అప్పజేప్పాలని అప్పజేప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాకుండా వారి పైన ఏటువంటి చర్యలు తీసుకోవడం జరగదని తెలిపారు. ముఖ్యంగా వేటాడడమే ప్రధాన వృత్తి గా ఉన్న వారు తమ వైఖరి మార్చుకోవాలని, వారి అభివృద్ధికి అటవీ శాఖ నుండి పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ అధ్వర్యంలో కొన్ని రహస్య ప్రాంతాలను, గొత్తి కొయ గూడాలను గుర్తించడం జరిగిందని సోమవారం నుండి అ ప్రాంతాలలో, గూడాలలో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని ఈ లోపులోనే తమ వద్ద ఉన్న వేటాడే వస్తువులను అటవీ శాఖ లో అప్పజేపితే వారిపైన చర్యలు తీసుకోము అని, అటవీ శాఖ అధికారులు కార్డన్ సెర్చ్ నిర్వహించిన సమయంలో వేటాడే వస్తువులు పట్టుబడితే వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఇన్‌చార్జ్ డీఆర్‌వో చేరుకూరు నారాయణ,చిన్నబోయిన పల్లి డీఆర్‌వో ప్రహ్లద్, కొండాయి, ఐలాపూర్ ఏఫ్ఏస్‌వో బాలాజీ, బీట్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

### ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు

### భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.



శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం లో, గోవిందరావు పేట మండలం కేంద్రం లోని రైతు వైదిక లో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం



గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎం పి డి ఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చందంపేట, ఏప్రిల్ 19 (సాక్ష్యం):
చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసులు ముందుంటారని ఎమ్మెల్యే అన్నారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి పోలీసు శాఖ తరుపున వైద్య శిబిరం




ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల రక్షణకే పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. త్వరలో దేవరకొండలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100పడకల నుంచి 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని అన్నారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం పోలీస్ శాఖ వారు ఎమ్మెల్యేని మెమెంటో అందజేసి,శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో . ఏఎస్పి మౌనిక. సీఐ . సురేష్. చందంపేట ఎస్ఐ సతీష్ . నేరడుగొమ్ము ఎస్ఐ. సతీష్ కుమార్ .ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

### ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ.

### రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి

కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)
జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 2025 సెషన్2 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం విడుదల చేసింది. పర్సంటైలతోపాటు ర్యాంకులను ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ





రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన ఎస్.డి హుజైఫా ఆల్ ఇండియా స్థాయిలో 3,469 వ ర్యాంకు, టి రోహిత్ రెడ్డి 4,160, ఎస్ దీక్షిత 4,635వ ర్యాంకు, పి సూర్యప్రకాష్ 6,253వ ర్యాంకు, సిహెచ్ కుషాల్ సాయి స్వరూప్ రెడ్డి 8,241 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను మెరుగుపరిచి వారి నుండి ఉన్నతమైన ర్యాంకులను సాధించడమే రేస్ కళాశాల లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యా ప్రమాణలలో ఎక్కడ రాజీపడకుండా విద్యార్థులకు మంచి బోధనను అందించే ఉపాధ్యాయుల చేత విద్యను అందిస్తున్నామన్నారు. ఇదే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)
పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారు. మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. పాఠశాలలోని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, రాష్ట్రీయ ఆవిష్కార్ సప్త హ్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రీన్ షర్టులు, క్యాప్ లు ధరించి పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలు, నీటి సరఫరా సంరక్షణ పద్ధతులను, పరిసరాల పరిశుభ్రత విషయాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**

**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్):
ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్






ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, ఈ ఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం మీతో ఉంటా

### మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

### ద్వాక్రాగ్రూప్ క్రింద 82 వేల రూపాయల చెక్కు అందజేత

### మెదక్ పట్టణంలో చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఎస్సి కార్పోరేషన్ క్రింద మహిళాలబ్ధిదారులకు కుట్టుమిషన్ ల అందజేత

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 19 ఏప్రిల్:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సిఎంఆర్ఎఫ్ పథకంతో పేదోళ్ళు దైర్యంగా వైద్యం చేయించుకునే అవకాశం ఉందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ పట్టణంకు చెందిన ఇరవై మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కొరకు నిరంతరం ప్రజలతో ఉంటానని ఆయన అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం పేదోళ్ళు కడుపునిండ అన్నం తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ధృడనిర్ణయం తీసుకుందని ఆయన గుర్తుచేశారు. అనంతరం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సి కార్పోరేషన్ క్రింద కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళా లబ్దిదారులకు సర్టిఫికేట్ లతో పాటు కుట్టుమిషన్ లను అందజేశారు. అనంతరం మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ లో ద్వాక్ర గ్రూప్ క్రింద ఇటీవల మ్యాకల సరోజన మృతి చెందగా వారి భర్త. మ్యాకల రవీందర్ కు 82 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, అరునార్తి వెంకటరమణ, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ, దొంతి లక్ష్మి, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడగే స్వరూప ముత్యం గౌడ్, రాగి అశోక్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, గాడి రమేశ్, యం.డి. సూఫి, ప్రభాకర్, ప్రవీణ్, భూపతి, మహిపాల్, రాజలింగం, భరత్ గౌడ్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు

### నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

### ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు

### భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 19 ఏప్రిల్:
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్తోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గోగువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం

### గర్భిణీలు బాలింతలు కూల్డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదు : టీచర్లు ఝాన్సీ రాణి,మల్లేశ్వరి

సాక్ష్యం న్యూస్ / ఏప్రిల్ 19/ మిర్యాలగూడ
మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో గల చిల్లాపురం సెక్టార్ పరిధిలోని గోగువారి గూడెం అంగన్వాడి కేంద్రాల పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం ను ప్రాజెక్టు సిడిపిఓ మమత, సూపర్వైజర్ వాణి, ఆదేశానుసారం షెడ్యూలు ప్రకారం పోషణ



పక్షంలోని భాగంగా పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ అక్కడకు విచ్చేసిన గర్భిణీ బాలింతలకు మరియు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికార ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా చిరుధాన్యాల ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆహార భద్రత పాటించాలని చెప్పడం జరిగింది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పౌష్టికార ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు బాలింతలు తగు నియమాలు పాటిస్తూ సమతుల్ ఆహారాన్ని తీసుకుంటూ రోజువారి జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకొని కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదని అలాగే పిల్లలకు జంక్ ఫుడ్స్ తినే అలవాటు మానిపించాలని వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అధిక ప్లాస్టిక్ వినియోగం వలన క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బంధన కంటి ఝాన్సీ రాణి, జంగమల్లేశ్వరి, ఏఎన్ఎంలు పద్మ, జ్యోతి, రజినీకాంత్, ఆశా వర్కర్, శకుంతల, హెల్పర్స్, గర్భిణీలు బాలింతలు, కిషోరబాలికలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :
సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ను వరంగల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.



## అవిశ్వాసం గెలిచినా..విశ్వాసం కోల్పోయారు

**మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు**

విశాఖపట్టణం,ఏప్రిల్19(సాక్ష్యం): గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు- చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు. ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ-సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..

## తిరుమల పవిత్రతను కాపాడండి

**చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు**
**ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి**
**స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపుఇవో**

తిరుమల,ఏప్రిల్19(సాక్ష్యం): పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు- పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ- డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు

**విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ వైవి**

విజయవాడ,ఏప్రిల్19(సాక్ష్యం): సిట్ విచారణ తర్వాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేయడం కలకలం రేపుతోంది. అయితే, సాయిరెడ్డి వ్యాఖ్యలకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.. పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదో రకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కోటరీ ఉందా.. లేదా..? అసలు కోటరీ నడిపిందెవరో ఆయనకు తెలియదా..? అని నిలదీశారు.. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు నాయకులతో, అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు అని స్పష్టం చేశారు.. కోటరీ ఉందో లేదో ఆయనకే తెలియాలన్నారు. ఇక, పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పిందఅని ప్రశ్నించారు. నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పోయానని ఆయనే చెబుతున్నాడు.. అసలు మా పార్టీలో నంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు.. రాబోయే రోజుల్లో కూడా ఉండదని.. మా పార్టీలో 1 నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్ రెడ్డే అని స్పష్టం చేశారు.. కూటమి అధికారంలోకి వచ్చాక మా నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు.. లిక్కర్ స్కామ్ అని భూతద్దంలో పెట్టి చూస్తున్నారు.. భయపెట్టి కొంతమందిని లొంగదీసుకునే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు.. అయితే, అన్నింటి పైనా న్యాయపోరాటం చేస్తామని వైవి స్పష్టం చేశారు.. మా హయాంలో ఎలాంటి స్కామ్‌లు జరగలేదన్నారు.

## టిటిడిలో అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ

**టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి**

తిరుమల,ఏప్రిల్19(సాక్ష్యం): టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ కోరతామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి గోశాలలో ఆలిండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గో సంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంతమంది ఫోన్‌లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నానని, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు. గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత పది నెలల్లో ఏమి జరగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు- కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై తమకు తెలిసింది కొంతేనని, ఇంకా చాలా ఉందన్నారు. టిటిడి గోశాల గోవులను ఒంగోలులో అమ్ముకున్నట్లు- తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ హరినాథ్‌రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు- తెలుస్తోందన్నారు. అంతకుముందు గోవులకు అందుతున్న దాణా, తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం వంటి వాటి గురించి గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్ పాల్గన్నారు.

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

**ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు**

**ఎన్నికను బహిష్కరించిన వైకాపా**

**మేయర్ రేసులో పీలా శ్రీనివాస్**

**అభివృద్ధి కోసమే అవిశ్వాసం: పల్లా శ్రీనివాస్**

విశాఖపట్నం,ఏప్రిల్19(సాక్ష్యం): విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు




ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉండగా.. డిప్యూటీ- మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ ప్రక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# ఈ- వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు ఆవరోదాలు..

**ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం..**
**ఈ- వేస్ట్ సేకరణను ఉద్యమంగా చేపడదాం..కాలుష్యాన్ని నివారిద్దాం..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్.**

విజయవాడ,ఏప్రిల్19(సాక్ష్యం): ఈ- వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు




కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, విఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టిన్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్,




ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ- వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ- వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ అంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ సేకరణలో ముందుండాలి

**అధికారులకు సూచించిన మంత్రినారాయణ.. నెల్లూరు స్వచ్ఛకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

అమరావతి/నెల్లూరు,ఏప్రిల్19(సాక్ష్యం): వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీ-ల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి కమిషనర్లు, ఇంజనీర్లతో శనివారం ఉదయం 6 గంటలకు మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. -టెలికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు.ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని



మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీ-ల అభివృద్ధికే కేటాయిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూరులో అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.... అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ-ల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈరోజు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు.

స్వచ్ఛంద్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇదిలావుంటే నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తీశారు. వీఆర్సీ కూడలి నుంచి నర్తకి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేస్ట్‌పై పోరాటం చేయాలని నారాయణ పిలుపుకు విశేష స్పందన వచ్చింది. నర్తకి సెంటర్‌లో ఈ వేస్ట్ సేకరణ వాహనాలను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు, ప్రజల చేత మంత్రి నారాయణ స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. మనస్సు స్వచ్ఛంగా ఉండి.. ఇళ్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే అదే స్వచ్ఛత అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారని మంత్రి నారాయణ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉండటంతో ఏపీ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటు-న్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వచ్ఛ కార్యక్రమం సరిగానే జరిగిందని తెలిపారు. 2019 నుంచి గత జగన్ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాన్ని వదిలేసిందని అన్నారు. గత ఐదేళ్లు చెత్తపై చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త మనకు ఇచ్చి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రాష్ట్రంలో ఉన్న చెత్త శుభ్రం చేయాలని ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## చీరతో చెట్టుకు ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 19 దంతాలపల్లి ప్రతినిధి
ఒక యువకుడు చీరతో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వేములపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పిల్లల



రాజు తెలిపిన వివరాల ప్రకారం దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల బాబు వయసు 34 సం.లు తండ్రి మల్లయ్య (లేట్) అను యువకుడు తన ఇంటి వద్ద ఆదివారము తెల్లవారుజామున సుమారు 2.00 గంటల సమయంలో అందరూ నిద్రపోతున్న సమయంలో చెట్టుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయిఉన్నాడు అని తన తల్లి ఎనగందుల యశోద భర్త మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించనైనదని స్థానిక ఎస్ఐ తెలియజేశారు.

## గణిత శాస్త్రంలో నరసింహమూర్తి సేవలు ఎనలేనివి

### తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు.
### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణిత అష్టావధాని నరసింహమూర్తికి ఘన సన్మానం


.సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 19 తొర్రూరు ప్రతినిధి
గణిత శాస్త్రంలో ఎనలేని పరిశోధనలు చేసి సులువుగా విద్యా బోధన చేసేందుకు గణిత శాస్త్ర అష్టావధాని అడ్లూరి నరసింహమూర్తి సేవలు ఎనలేనివని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు అన్నారు. శనివారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామ వాస్తవ్యులు అడ్లూరి నరసింహమూర్తి గణిత శాస్త్రంలో చేసిన సేవలకు గాను లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ ఆధ్వర్యంలో




శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకిరాల హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తొర్రూరు ప్రాంతం నుండి గణిత శాస్త్ర అష్టావధానీగా ఉండటం గర్వకారణమనీ అన్నారు,వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు, డాక్టర్ ఎల్ వెంకటేష్ రెడ్డి, డాక్టర్ రామ నరసయ్య, రామేశ్వర రాజు, తమ్మెర విశ్వేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, ముడుపు రవీందర్ రెడ్డి, శాఖ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, మహమ్మద్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా బేతాళ స్వామిని దర్శించుకున్నకాంగ్రెస్ జిల్లా నాయకులు, న్యాయవాది బిముక్టాపూర్ సంగన్న

నారాయణఖేడ్ ఏప్రిల్ 19( సాక్ష్యం న్యూస్ )
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, న్యాయవాది ముక్టాపూర్ సంగన్న శనివారం అల్లదుర్గం లోని బేతాళ స్వామిని తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే క్రమంలో పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రీతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డిలో జిల్లాలో500 కుటుంబాలకు



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. కుల గణన ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంపుదల చేశాం. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం వస్తుంది అన్నారు .15 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అందేలా వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు ప్రజలకు ఏం చేయాలో అన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు .అయినా వాటిని చెప్పుకోవడం లేదన్నారు. ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారిని ఆదుకునే పథకాలను తీసుకొచ్చే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుంది అన్నారు. అత్యంత వెనుకబడిన వారిని ఆదుకోవడం సామాజిక న్యాయం చేయడం ద్వారా వర్గీకరణ ఫలాలు అందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు వేల సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తూ మరోవైపు నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సబ్సిడీ లోన్లు



ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో మరో 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ టి జి ఐ ఐ సి నిర్మల జగ్గారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు

### జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం
### తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
### అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, ఏప్రిల్ 19 ( సాక్ష్యం న్యూస్ )
ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు(రాజేశ్వరరావు) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత



కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్
### -కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.శనివారం రోజు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని బీ జేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మా ట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం



అధికా రంగా నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఉపాధ్యాయ ఎ మ్మెల్సీ మల్క కొమురయ్య,పట్ట భద్రు ల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి ఫో టోలు ఏర్పాటు చేయక పోవడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖం డిస్తుందన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రం లోని విపంచి కళానిలయంలో ప్రభు త్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల ఫోటో లు లేక పోవడం జిల్లా ప్రజలు,పార్టీ నాయకులను మనో వేదనకు గురి చేసిందన్నారు.దీనికి కారణమైన అధి కారులపై చర్యలు తీసుకోవాలన్నా రు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.తోడుపు నూరి వెంకటేశం,కెమ్మసారం సంతోష్, బొడ్డు సునీల్,నరేష్ఎయిర్టెల్ వెంక టేశం పాల్గొన్నారు.


# బడుగుల ఆశాజ్యోతి " గౌతు " : గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్

### " లచ్చన్న " మార్గం ప్రతి పౌరునికి అనుసరణీయం : టి.సి.హెచ్ చెన్నయ్య
### " హరిజన సేవాసంగ్రామం " ఆదర్శనీయం : మందా.మరియబాబు
### రాజకీయ మేధావి " గౌతు " : దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి
### సోషలిస్ట్ ప్రజానాయకులు " గౌతు " : " షేక్ ఇస్మాయిల్ "

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
స్వాతంత్ర్య సమరయోధుడు,బడుగు బలహీన వర్గాల ప్రజానాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సభ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో " గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్ " అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వివరాల్లోకెళితే శనివారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహానికి బహుజన నేతలందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో సభ అధ్యక్షులు " గజ్జా వెంకటేశ్వర్లు గౌడ్ " మాట్లాడుతూ గీతకులాల ఐక్యతకు గౌతు లచ్చన్న చేసిన కృషిని,స్వాతంత్రోద్యమంలో జరిపిన పోరాటాలను గుర్తుచేశారు.బీసీల



రిజర్వేషన్లకు కృషి చేసిన మహోన్నతవ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అంటూ ఆయన పేర్కొన్నారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు " దుగ్గెంపూడి.బాలకృష్ణారెడ్డి " మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా,బలహీన వర్గాలు,రైతు,కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను కొనసాగించారన్నారంటూ ఆయన పేర్కొన్నారు.అనంతరం వైకాపా ఎస్సీ సెల్ నాయకులు " సింగ.ప్రసాద్ " మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. తదుపరి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు " మందా.మరియబాబు " మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలకై పోరాడి నిలిచిన మహానాయకు డు సర్దార్ గౌతు లచ్చన్న గురించి ఆయన కొనియాడారు.అనంతరం ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు " షేక్ ఇస్మాయిల్ " మాట్లాడుతూ రైతుల కోసం ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకు సర్దార్ పాదయాత్ర చేసి రైతాంగ సమస్యలు పరిష్కరించారు.లచ్చన్న రాజకీయ జీవితాన్ని నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తదుపరి భారతీయ జనతా పార్టీ బీసీ సెల్ నాయకులు " శ్రీరాములు " మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, చేతి వృత్తుల వారి కోసం 1930వ సంవత్సరంలో ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకూ సుమారు 1000 కిలోమీటర్లు గౌతు లచ్చన్న పాదయాత్ర చేసి లక్షలాది మంది కష్టాన్ని చాటి చెప్పిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న అంటూ ఆయన కీర్తించారు.తదుపరి విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నాయకులు" గుండ్ల రంగనాయకులు గౌడ్ " మాట్లాడుతూ తొలి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలించిన ప్రకాశం ప్రభుత్వాన్ని పడగొట్టి,గీత కార్మికుల కొరకు పోరాడి గెలిచిన సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ప్రతి గీత కార్మికుడికి ఆదర్శం కావాలన్నారు.అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అభ్యుదయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు " కంచర్ల.నాగేశ్వరరావుగౌడ్ " మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా,జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారునిగా,రాజకీయ నాయకునిగా సర్దార్ గౌతు లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ని మహనీయునిగా నిలబెట్టిందన్ని ఆయన పేర్కొన్నారు.చివరగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉద్యోగి,సీనియర్ కామ్రేడ్ " టి సి హెచ్ చెన్నయ్య " మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటాలు చేసిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలను,పోరాటాలను ప్రతి ఒక్క పౌరుడు కర్తవ్యంగా భావించాలన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న ఏకధాటిగా వరుసగా 35 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా,ఎంపీగా,మంత్రిగా నిబద్ధతతో సేవలందించిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న అంటూ ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి కంచర్ల టపాకేశవులు గౌడ్, కంచర్ల వెంకటయ్య గౌడ్,కంచర్ల కృష్ణ గౌడ్, గుండ్ల.ప్రసాద్ గౌడ్,'ముడమంచు.గురవయ్య యాదవ్',ముటుకూరి.వెంకటేశ్వర్లు',కుంభసాని వెంకటేశ్వర్లు యాదవ్' ,కంచర్ల సుందర్ బాబు గౌడ్,జూపల్లి శ్రీనివాసులు




గౌడ్,దొంత ఆంజనేయులు గౌడ్,నక్క యోగేశ్వరరావు,ఆవుల యోగయ్య చౌదరి,'ముడమంచు.గురుమూర్తి యాదవ్ ', వేగినాటి.గంగయ్య చౌదరి,'షేక్.అబ్దుల్ ఖలీల్' ,ఉప్పలపాటి రమేష్ బాబు',బూసారపు సత్యనారాయణ గౌడ్',కోట్లా.కొండయ్య మాదిగ,కంచర్ల గాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి

.సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 19 దంతాలపల్లి ప్రతినిధి

దంతాలపల్లి మండల పరిధిలో 17 గ్రామ పంచాయతీలకు గాను 10 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు జనవరి నెల నుండి మార్చి నెల వరకు జీతాలు లేక మేము మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని మండల అధ్యక్షుడు ఇమ్మడి రంజిత్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత జీతాలు పెంచుతామని హామీ





ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినగాని ఫీల్డ్ అసిస్టెంట్ల కు ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు చాలా బాధాకరంగా ఉన్నదని తక్షణమే మా సమస్యలను పరిష్కరించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామని మా బాధలను స్థానిక కలెక్టర్ దృష్టికి తీసుకపోవాలని దంతాలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ సలహాదారులు మార్క వెంకన్న, మిడతపల్లి జగన్, మండల ఉపాధ్యక్షులు బండారి విజయ, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, కార్యదర్శి కోమ్ము నాగయ్య, కోశాధికారి మిడతపల్లి సహదేవ్, కమిటీ సభ్యులు ధర్మారపు సత్తయ్య, ఎర్రం శంకర్ ,పెద్ద ముప్పారం మధు, దాట్ల ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ కొలంబో విద్యార్థికి ఐఐటి వాల్యూమ్ 2 పరీక్షలో గోల్డ్ మెడల్

నర్సంపేట ఏప్రిల్19( సాక్ష్యం న్యూస్ )

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని ఫాదర్ కొలంబో పాఠశాలలో ఐఐటి వాల్యూమ్ 2, వేదిక్ మ్యాథ్స్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ను విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు



చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించారు. ఈ ఫలితాలలో ఆరవ తరగతి విద్యార్థిని కలకోటి వర్షిత పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా, ఈదునూరి అర్చన ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ థామస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని విద్యార్థులు చదువుకోవాలని చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి మంచి నడవడికతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ థామస్ రెడ్డి, ఐఐటి మ్యాథ్స్ టీచర్ కె సతీష్,నవ్య, సిస్టర్ సబిత, సోనియా, సుస్మిత,ప్రవీణ్, విద్యార్థులు తదితరులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎఫ్టిఓఎస్ లను అందించిన ఎమ్మెల్యే పట్లోళ్ల

నారాయణఖేడ్ నియోజకవర్గంఏప్రిల్ 19( సాక్ష్యం న్యూస్ ):

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు వారి సొంతింటి కలను నిజం చేయాలని ఉద్దేశం లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద ప్రజలకు ఇండ్లను ఇవ్వాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక పైలెట్ గ్రామంగా తీసుకొని లబ్ధిదారులందరికీ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని దానిలో





భాగంగా బేస్ మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు ఎఫ్ టి ఓ ఎస్ లను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరిధిలో ఉంటేనే ఆలయాలు మరింత అభివృద్ధి

**కోదండ రామాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయాల కమిటీలు అవినీతికి పాల్పడ్డారు**

**ప్రవేటు వ్యక్తులు సొంత వ్యాపారాలు, రాజకీయాల కోసం నిధుల దుర్వినియోగం**

**భక్తులకు సామాజిక సేవలు అందించిన దాఖలాలు శూన్యం**

**కోదండ రామాలయం, వెంకటేశ్వర దేవాలయాల రికార్డులను అడిగిన ఎండోమెంట్**

**ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ చొరవతో దేవాదాయ శాఖ నోటీసులు జారీ**


**దేవాలయాల సొమ్ముతో పాటు విశిష్టతను కాపాడడమే ముఖ్య ఉద్దేశ్యం**

**త్వరలో జి.ఓ.ను విడుదల చేయనున్న దేవాదాయ శాఖ**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 19 ఏప్రిల్:

మెదక్ పట్టణంలోని ప్రాచీన దేవాలయాలు అయినటువంటి శ్రీ కోదండ రామాలయం తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలపై ప్రవేటు వ్యక్తులు కమిటీలు వేసి సొంత వ్యాపారాలు, స్వార్థ రాజకీయాల కోసం దేవుని సొమ్ముని, ఆ దేవాలయాల యొక్క విశిష్టతను దెబ్బతీశారని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ అతి ప్రాచీనమైనటు వంటి దేవాలయాలు ప్రవేటు వ్యక్తులు లక్షల రూపాయలు చందాలు మరియు టోకెన్ లపై వసూళ్ళు చేసి అవినీతికి పాల్పడుతున్నట్లు ఆయన మండిపడ్డారు. ఇట్టి విషయమై ప్రాచీన దేవాలయాల విశిష్టతో పాటు ఆలయాల అభివృద్ధి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖకు ఇట్టి విషయమై లేఖను పంపినట్లు పేర్కొన్నారు. ఇట్టి లేఖపై స్పందించిన దేవాదాయ శాఖ శ్రీ కోదండ రామాలయం దేవాలయం అధ్యక్షులకు నోటీస్ నెం. 33/%×అంజూ/జుఅస్/ఐవజ్/వీ.ఎ/ఐఅజ/2025, ద్%. 18.04.2025 ద్వారా ఇట్టి దేవాలయానికి సంబంధించినటువంటి భూమి రికార్డు, టికెట్లు, డోనేషన్లు, షాపుల వివరములు, నెలవారి రుసుములతో పాటు ఇతర రికార్డులను ఎండోమెంట్ శాఖకు


Lr.No.33/Insp/Endt/Dept/ Mdk/Div/2025, Dt 18/4/25
నోటీస్

అప్పగించాలని పేర్కొన్నట్లు వారు తెలిపారు. అదే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయల అధ్యక్షులకు నోటీస్ నెం. 32/%×అంజూ/జుఅస్/ఐవజ్/వీ.ఎ/ఐఅజ/2025, ద్%. 18.04.2025 ద్వారా భూమి రికార్డు, టికెట్లు, డోనేషన్లు, షాపుల వివరములు, నెలవారి రుసుములతో పాటు ఇతర రికార్డులను ఎండోమెంట్ శాఖకు అప్పగించాలని ఎండోమెంట్ శాఖ స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. భక్తులకు సామాజిక సేవలు అందించిన దాఖలాలు శూన్యం... మెదక్ పట్టణంలోన అతి ప్రాచీనమైనటువంటి శ్రీ కోదండ రామాలయంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల కమిటీలు కనీసం భక్తులకు గాని ప్రజలకు గాని సామాజిక సేవలు అందించిన దాఖలాలు లేవని, స్వార్థపుతో కూడిన ప్రవేటు వ్యక్తులు రాజీకయ లబ్ది కోసం కమిటీలు వేసుకోని దేవాలయాల సొమ్మును అవినీతికి పాల్పడినట్లు ఆయన ఆరోపించారు.

**ప్రవేటు వ్యక్తులు... రాజకీయ స్వార్థం కోసం దేవాలయాలను వాడుకుంటున్నారు...**

కొంతమంది స్వార్థపు వ్యక్తులు రాజకీయ స్వార్థం కోసం దేవాలయాలను వాడుకుంటున్నట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. పట్టణంలోని ప్రాచీన దేవాలయాలు అయినటు వంటి శ్రీ కోదండ రామాలయం తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను ప్రవేటు వ్యక్తులు కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి యేటా నిర్వహించే ఉత్సవాలకు చందాలు మరియు టోకెన్ల రూపంలో డబ్బులు వసూళ్ళు చేసి అవినీతికి పాల్పడినట్లు పేర్కొన్నారు. దేవాలయాలను అభివృద్ధిపర్చడమే లక్ష్యంగా త్వరలోనే దేవాదాయ శాఖ ద్వారా మరింత నిధులు తీసుకువచ్చి దేవాలయాల యొక్క విశిష్టతను కాపాడడమే ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి
సాక్ష్యం న్యూస్ 19 ఏప్రిల్

శనివారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలులో.ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు జరిగిందని, యాసంగి పంట కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోలు చేయాలని సూచించారు. వానా కాలం పంట కొనుగోలుపై కలెక్టర్లను, అదనపు కలెక్టర్లును, పౌర సరఫరాల అధికారులను, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పరికరాలు కొరత ఉ ంటే తక్షణమే కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధిక ధర అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా విక్రయాలు చేసుకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. మన రాష్ట్రంలో ప్రజలు దొడ్డు రకం బియ్యం తినడం మానేశారని ఆపేసారని తెలిపారు. 84 శాతం జనాభాకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అయిందని, పేదలు, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో తీసుకుంటున్నారని దీని ద్వారా 84 శాతం జనాభాకు ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి



మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై సన్నద్ధత పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాలు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 ధరలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయిస్తున్నామని, గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై డిఆర్డీఏ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా గుర్తింపునకు మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
ఏప్రిల్ 19. సాక్ష్యం న్యూస్:

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మే మొదటి వారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్దిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## అవగాహన సదస్సును విజయవంతం చేయాలి






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 19 ,)సాక్ష్యం న్యూస్ ),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం - 2025 అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసిల్దార్ రాఘవరెడ్డి అన్నారు . శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం కిన్నెర కల్యాణ మండపంలో నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు .ఈ అవగాహన సదస్సులో భూభారతి చట్టం -2025 విధివిధానాలను వివరించడం జరుగుతుందన్నారు. కావునా మణుగూరు మండలంలోని ప్రజలు, రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులకు వెదురు సాగుపై అవగాహన కల్పించాలి: రజిత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 19,( సాక్ష్యం న్యూస్),** రైతులకు వెదురు సాగుపై అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు , ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఆమె నిర్వహించిన సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.ఒక కోటి టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి , చంద్రుగొండ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు ఆన్లైన్ లో డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మింగ్ సీఆర్పీల పనితీరు పై చర్చించారు. మునగ సాగు,ఆకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య ,సంబంధిత అధికారులు , తదితరులు ,పాల్గొన్నారు.

## శిశు మరణం పై నిర్ధారణ కమిటీ విచారణ



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్)** శిశు మరణం పై నిర్ధారణ కమిటీ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం జిల్లా ప్రధాన ఆస్పత్రి ములుగు యందు సంభవించిన శిశు మరణం పై జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ఆధ్వర్యంలో నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. దీంతో శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్ లో శిశు మరణం పై ఏర్పాటు చేసిన నిర్ధారణ కమిటీ శిశు మరణంకు గల కారణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి , బిల్లా ప్రవళిక భర్త చందు గ్రామము బండారుపల్లి గర్భిణీ స్త్రీ, జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు వివరాలు ఉన్న రిపోర్టును పరిశీలించడం జరిగినది. నిర్ధారణ కమిటీ తో చర్చించడం జరిగినది. నిర్ధారణ కమిటీ పరిశీలన పూర్తి నివేదిక ను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్ధారణ కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్. జగదీశ్వర్, ఆ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సుధాకర్ మత్తు డాక్టర్ .భారతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. రణధీర్ డా. శ్రీకాంత్, డి డబ్ల్యు ఓ శిరీష, ములుగు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకుపతి, డాక్టర్. నాగనిష్ గణేష్ నిర్ధారణ కమిటీ పాల్గొన్నారు.

### జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయి
## ర్యాంక్ సాధించిన ఎన్ఆర్ఎస్ కాలేజ్ విద్యార్థి




**కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)** శుక్రవారం రాత్రి ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. కాలేజీ కు చెందిన కొండా నాగమహేశ్ జాతీయ స్థాయిలో 207 వ ర్యాంక్ సాధించాడు. కాలేజ్ కు చెందిన పోషం సాయి రవితేజ జాతీయ స్థాయిలో 1450 ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. తమ కాలేజ్ లో పని చేస్తున్న సిబ్బంది బోధన, విద్యార్థుల ప్రతిభతో ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఆంగోతు స్వాతి జాతీయ స్థాయిలో 12,950, ఎల్. మున్నా 15,622, బీ. ఈశ్వర్ నాయక్ 17,466, కొలిశెట్టి వంశీ లు జాతీయ స్థాయిలో 21,321 ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ లతో పాటు లెక్చరర్లు అభినందించారు

## పేదవాడి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్ ) :** పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే సన్న బియ్యం పంపిణీ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర గార్ల ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎంపీ పోరిక బలరాం నాయక్ , జిల్లా కలెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆర్ డిఓ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు రోజులు అకాల వర్షాలు

- రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో రెండు రోజులు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణం శాఖ సూచన ప్రకారము రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచన ప్రకారం ములుగు జిల్లాలో ఈరోజు రేపు అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నదని జిల్లాలో ఉన్న సమస్త రైతులకు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు తెలియజేయునది ఏమముగా నేడు, రేపు మరియు ఎల్లుండి జిల్లాలో అందరు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవరుతో కప్పి ఉంచి ధాన్యం రాశి చుట్టూ గాతు తీసి ఉంచి అందరు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

### కోదాడ బార్ అసోసియేషన్
## నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



**కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)** కోదాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డిని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ శనివారం సన్మానించారు. రమేష్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో ఎనలేని సేవలు అందించి, అందరి మన్ననలు పొందుతూ, సోదర స్నేహభావంతో ముందుకెళ్తూ, కోదాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం హర్షించదగ్గ విషయమని, కోదాడ కోర్టును అన్ని విధాలుగా,అభివృద్ధి పదంలో నడిపిస్తారని, ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు పాస్టర్ యేషయా, కుడుముల రాంబాబు, జీవన్ నాయక్, గంధం సైదులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు



**కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, %ఖుూదీవీ% బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఇన్విజిలేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. చీఫ్ సూపర్డెంట్ జి రాజు డిపార్ట్మెంటల్ అధికారి మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గేట్ కాలేజీ బిల్డింగ్ పై నుండి దూకి బీటెక్ విద్యార్థిని బలవన్మరణం



**కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పగడపల్లికి చెందిన కృష్ణవేణి శనివారం తెల్లవారుజామున కాలేజీ బిల్డింగ్ పై నుండి దూకి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది.ఉగాదికి ఇంటికి వెళ్లి కృష్ణవేణి శుక్రవారం సాయంత్రం తల్లితో కలిసి కళాశాలకు వచ్చి రాత్రి తల్లి కూతురు హాస్టల్ గదిలోనే ఉన్నారు.తెల్లవారు జామున తల్లి రూంలో ఉండగానే కళశాల భవనంపైకి వెళ్లి అక్కడి నుంచి దూకడంతో తీవ్ర గాయాలతో అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది.కళాశాల యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు చిలుకూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసుప్రభు పునరుత్థాన పండుగ






**కోదాడ ఏప్రిల్ 19 (సాక్ష్యం)** ఏసుప్రభు పునరుత్థాన పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము ద్వారా ఏసుప్రభు వారి మరణ పునరుత్థానములను ప్రకటించుటకు దేవుడు గొప్ప అవకాశం కల్పించి ఉన్నాడని, ఈ కార్యక్రమం ద్వారా ఏసుప్రభు మరణమును జయించి తిరిగి లేచి ఉన్నాడని చాటి చెబుతూ వీధిలో నడిచి వెళుతూ సప్త సువార్తను ప్రకటించారు. ఈ కార్యక్రమనకు యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోర్ కమిటీ చైర్మన్ సిహెచ్ లూకా కుమార్ వైస్ చైర్మన్ జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ ఎం సుందర్ రావు కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్ అధ్యక్షులు రెవరెండ్ వి యేసయ్య డేవిడ్ రాజారావు సెక్రటరీ ఈ రాజేష్, రెకే ప్రభుదాస్ కోదాడ మండల ప్రెసిడెంట్ శాంత వర్ధన్ మోతి మండల ప్రెసిడెంట్ ఉపాధ్యా చిలుకూరు ప్రెసిడెంట్ అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ పాల్గొన్నారు. కోదాడ క్రైస్తవ నాయకులు కోటయ్య జాన్ జగ్గు నాయక్ రాంబాబు గుండెపంగు రమేష్ పంది తిరుపతయ్య లు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ



**సాక్ష్యం న్యూస్ హైదరాబాద్** నల్లగొండ పట్టణానికి చెందిన మురారి శెట్టి రుత్విక్ మణిసాయి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 281 వ ర్యాంకు సాధించాడు హైదరాబాదులోని నారాయణ కళాశాలలో విద్యను అభ్యసించినాడు ఇతని తల్లిదండ్రులు శ్రీనివాస్ రాధాకుమారిలు ఇద్దరు ప్రభుత్వ టీచర్స్ గా పని చేయుచున్నారు త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించాలని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు

## జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ఘనవిజయం





**సాక్ష్యం న్యూస్ హైదరాబాద్** నల్లగొండ పట్టణానికి చెందిన మర్రి నిహాల్ రెడ్డి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 2987 ర్యాంక్ సాధించినాడు హైదరాబాదులోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యనభ్యసించినాడు ఇతని తల్లిదండ్రులు మర్రి మహేందర్ రెడ్డి ప్రముఖ జర్నలిస్టుగా కొనసాగుతున్నారు ప్రశాంతి ప్రభుత్వ టీచర్ గా పని చేయుచున్నారు త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించాలని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల 24 తేదీని పొడిగించాలని



**నారాయణఖేడ్ ఏప్రిల్ 19 ( సాక్ష్యం న్యూస్ )** రాజీవ్ యువ వికాస్ పథకం సబ్సిడీ రుణాల దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 24 తేదీ వరకు పొడిగించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త మున్వర్ ఖురేషీ శనివారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ సలహాదారు షబ్బీర్ అలీ, తెలంగాణ ఉన్నతాధికాలు, ఈ నెల 24 వరకు రాజీవ్ యువ వికాసం పథకం తేదీలను పొడిగించాలని , ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వెనకబడిన తరగతుల, వ్యాపారం చేసే ముస్లింలు, హనుమాన్ జయంతి, ఆదివారం, సెకండ్ సాటర్డే, అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవు రోజులు వచ్చాయని ఇన్కమ్,క్యాస్ట్ అప్లై చేసిన తొందర రాకపోవడంతో 14వ తేదీ ముగిసిపోయింది అన్నారు . వెంటనే ప్రభుత్వం చొరవ చూపి మరో అవకాశాన్ని ఇవ్వాలని కోరారు.

### 'నా చావుకు నేనే కారణం'..
## కానిస్టేబుల్ సూసైడ్ కేసులో కీలక విషయాలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా కాజీపేటలో అర్చన అనే మహిళా కానిస్టేబుల్ శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాజీపేట సీఐ కీలక విషయాలు తెలిపారు. అర్చనకు 2022లో వివాహం జరగగా.. మనస్పర్థలు రావడంతో 2023లో భార్యాభర్తలు విడాకులు తీసుకున్నారు. అయితే 2 ఏళ్లుగా ఆమె డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతుందన్నారు. డైవర్స్ అవడంతో మనస్తాపానికి గురై 'నా ఆత్మహత్యకు నేనే కారణం' అంటూ లేఖ రాసి సూసైడ్ చేసుకుందని తెలిపారు.



## తన్నీరు కళ్ళలో కన్నీరు

- చిన్నారి ఆవేదన మాటలకు చలిం చిన హరీష్ రావు
- చిన్నారిని ఓదారుస్తూ కంటతడ పెట్టిన హరీష్ రావు





**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** మాజీమంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ఆ ధ్వర్యంలో సిద్దిపేటలో విద్యార్థుల కో సం భద్రంగా ఉండాలి భవిష్యత్తులో ఎదగాలన్న అంశంపై నిర్వహించిన అ వగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి తన ఆవేదనను చెబుతూ అందరికీ కంటతట పెట్టించింది.తండ్రి చనిపోయాడు తన బాధ్యతలన్నీ తల్లి ఎంతో కష్టపడి చూసుకుంటుందని చిన్నారి సాత్విక అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం కన్నీరు పెట్టుకుంది.దీంతో అక్కడే ఉ న్న హరీష్ రావు చిన్నారిని అక్కున చేర్చుకుని ఆ అమ్మాయిని ఓదార్చడం తోపాటు కంటతడి పెట్టుకున్నారు.ఆవే దనకు లోను కావద్దని తాను అన్ని వి ధాల అండగా ఉంటానని చిన్నారి సాత్వికకు హరీష్ రావు భరోసానిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు ఆ చిన్నారిని పక్కనే కూర్చోపెట్టుకొని ఎంతో మనోధైర్యాన్ని కల్పించారు.

## రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 19 ఏప్రిల్** విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నర్సాపూర్ మండల్ చిప్పల తుర్తి కస్తూరిబా బాలికల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మండల్ చిప్పలతుర్తి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఖబర్ధార్ బిడ్డ అద్దంకి దయాకర్



**నారాయణఖేడ్ నియోజకవర్గం ఏప్రిల్ 19( సాక్ష్యం న్యూస్ )** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పై కాంగ్రెస్ పార్టీ తక్షణమే చర్యలు తీసుకోవాలి లేకపోతే బయట తిరుగనివ్వం అని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ అన్నారు.పాకిస్తాన్ ప్రేమికుడు అద్దంకి కి ఎమ్మెల్సీ ఇవ్వడం కాంగ్రెస్ చేసిన తప్పు ఇటువంటి వ్యక్తికీ దేశ బహిష్కరణ చేయాలనీ కాంగ్రెస్ పార్టీ కూడా ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేసి పార్టీ నుండి సస్పెండ్ చేయాలి అని అన్నారు.ఎటువంటి మచ్చ లేని మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే అద్దంకి దయాకర్ కి బయట తిరుగనివ్వం అని హెచ్చరించారు.అలాగే మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు ఈ కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధిపై చిత్తచుది లేదు అని అన్నారు. ఇకనైనా బీజేపీ మీద కానీ నరేంద్ర మోడీ మీద కానీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఎంతటి వారైనా ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలపై ప్రేమ ఉంటే ఆరు గ్యారంటీలు అమలు చేయాలి అన్నారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025

- రైతులు, ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి
- పకడ్బందీగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 సాక్ష్యం న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిభూభారతి - చట్టం 25 అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు.గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యమై
## మండల అభివృద్ధికి సహకరించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.19 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి గంగారం మండలం దేశంలోనీ ఆకాంక్షిత ( ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం ) డెల్టా ర్యాంకింగ్ ల లో తెలంగాణ లోని "మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం అగ్రస్థానం" అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానం సంపాదించినందులకు అందుకు కృషి చేసిన జిల్లా అధికారులకు అదే విధంగా మండల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.ఆకాంక్షల బ్లాకుల కార్యక్రమం అనే ఈ పథకం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, అభివృద్ధి భాగస్వాములతో కలిసి ప్రారంభించబడింది. ఇందులో మన జిల్లా నుండి గంగారం మండలం ఎంపికైన విషయం అందరికి తెలిసిందే. ఈ కార్యక్రమం ప్రధానంగా వెనుకబడిన బ్లాకులలో జీవన ప్రమాణాలు మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తుంది.

**ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు:**

వెనుకబడిన ప్రాంతాల్లో ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధిని వేగవంతం చేయడం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలలో పురోగతిని ప్రోత్సహించడం, పోటీదారులుగా బ్లాకులు పనిచేసేలా చేయడం ద్వారా మంచి పాలన సాధించడం, పరిణామ సూచికల ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం ద్వారా పనితీరును కొలవడం. ఆరోగ్యం %ఽ% పోషణ, విద్య, వ్యవసాయం %ఽ% నీటి వనరులు, ఆర్థిక అభివృద్ధి %ఽ% మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి ప్రధాన లక్షణాలుగా వివిధ రంగాలలో డేటా ఆధారంగా ప్రతినిత్యం మానిటరింగ్ చేయడం, స్థానిక పరిపాలన వ్యవస్థల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి చేయడం వలన అభివృద్ధి సాధ్యమైతుంది.సామాజిక ఫలితాలు అభివృద్ధిని పెంపొందించడంలో, జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో కలిసి హెల్త్ అండ్ న్యూట్రీషియన్, విద్య, సామాజిక అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వ్యవసాయ, వ్యవసాయేతర అభివృద్ధి తదితర విభాగాలలో మండలంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయుటలో అన్ని శాఖలు ఏవిధంగా అయితే సమన్వయంతో పనిచేశారో అదే విధంగా పనిచేస్తూ అన్నింటిలో వంద శాతం అభివృద్ధి జరిగేలా చూడాలని గంగారం మండలాన్ని రాష్ట్రానికి, దేశానికి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్నారు.

**ఇందుకు శాఖ పరంగా వారి వివరణాత్మక సందేశాలు**

డాక్టర్ ప్రత్యూష, మెడికల్ ఆఫీసర్: నీతి ఆయోగ్ వారు ఇచ్చిన 7ఆరోగ్య సూచికల లో బాగంగా మాత శిశు సంరక్షణ, క్షయవ్యాధి నిర్మూలన,అసంక్రమణ వ్యాధుల స్క్రీనింగ్ ను గంగారం మండలంలో సంపూర్ణ సత్ఫలితాలను సాధించడంలో గంగారాం మండల పరిదిలో పనిచేయు ఏ. ఎస్. హెచ్. ఏ.లు, ఏ. ఎన్ ఎం.లు,పర్యవేక్షక సిబ్బంది అంకిత భావంతో ఆరోగ్య కార్య క్రమాలను సమర్థవంతంగా అమలు చేయటం ద్వారా దేశంలోని ఆకాంక్ష మండలాలు 500 లలో గంగారం మొదటి స్థానం లో నిలిచింది . ఇదే స్ఫూర్తి తో ఆరోగ్య కార్యక్రమాలను క్రమంతప్పకుండా పూర్తిచేస్తు ,ప్రజా ఆరోగ్యం లో మండలాన్ని ఎల్లపుడు ముందంజలో ఉంచటానికి కృషి చేస్తాము.

**ఎం.పి.డి.ఓ: ఆస్పిరేషనల్ బ్లాకులో నీతి అయోగ్ లక్ష్యాలను అభివృద్ధి వైపుకు తీసుకెళ్తా**

మండల వ్యవసాయ అధికారి: మండలంలో వ్యవసాయం చేసుకునే రైతులకు నీతి అయోగ్ సూచికలను మెరుగు పరచడంతో పాటు అన్ని విధాలుగా రైతులకు సహకారాన్ని అందిస్తాం.మండల విద్యాధికారి: పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు పిల్లల యొక్క హాజరు శాతాన్ని పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు సహకరిస్తాం. సి.డి.పి.ఓ: అంగన్వాడి పిల్లలలో పోషకాహార లోపాన్ని గుర్తించి, సామ్, మామ్ పిల్లలను యొక్క ఎదుగుదలకు తోడ్పాటు అందజేస్తా%శీ.

**ఆస్పిరేషనల్ బ్లాకు అధికారి: శ్రీనాథ్ హల్కే**

గ్రామీణ అభివృద్ధి లక్ష్యంతో, నేను నీతి ఆయోగ్ నిర్ణయించిన ఐదు ప్రధాన థీమ్‌లను, అభివృద్ధిని వేగవంతం చేయడంలో స్థానిక పరిపాలనతో కలిసి డేటా ఆధారిత ప్రణాళిక, పర్యవేక్షణ, మరియు సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాను. ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తాను.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, సి.పి.ఓ సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్. సత్యనారాయణ మూర్తి, మైనింగ్ అధికారిడి.ఈ.ఓ రవీందర్ రెడ్డి, ఈ ఈ పంచాయతీ రాజ్ అధికారి విద్యాసాగర్, మిషన్ భగీరథ ఈ ఈ కృష్ణారెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, గంగారం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం అధికారి శ్రీనాథ్ హల్కే, గంగారం ఎం.పి డి.ఓ , గంగారం పి.హెచ్.సి డాక్టర్ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కరింలో జాప్యం తగదు

- పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 19:** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికిజర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా మ

మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమినీ నాగరాజు),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త),ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ),కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా మరిపెడమండల కేంద్రంలోని ఒంటి కొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుపుల శంకర్ దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రియ వివాహము నల్గొండ జిల్లా నేరేడుచర్ల మండలం కేంద్రానికి చెందిన శివరామకృష్ణ వివాహ వేడుకకు హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, రామడుగు అచ్యుతరావు, డి ఎస్ రామ్ సింగ్, మాలి బాలాజీలు , నూతన దంపతులను ఆశీర్వదించారు.


## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు
### అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి



**బినారాయణఖేడ్ నియోజకవర్గంబిఏప్రిల్ 19( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు మరియు గ్రామాలకు చెందిన మొత్తం సీఎంఆర్ఎఫ్ 150 చెక్కులను లబ్ధిదారులకు ఈరోజు చెక్కులను అందజేసిన లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖేడ్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం
## రాకేష్ జన్మదిన వేడుకలకు అందరూ ఆహ్వానితులే.!

**సాక్ష్యం న్యూస్,శివంపేట.** ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్ జన్మదిన వేడుకలకు అందరూ ఆహ్వానితులే అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఈ జన్మదిన వేడుకను నిర్వహిస్తున్నారని ఈ వేడుక కొంపల్లి లోని ఎస్ఎల్ఎన్ సిగ్నేచర్ పార్కులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎండి జలగం రాకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నామని అన్నారు.




## మార్టూరులో భారీగా జిలిటెన్ స్టిక్స్ స్వాధీనం

**బాపట్ల,ఏప్రిల్19(సాక్ష్యం):** బాపట్ల జిల్లా మార్టూరు హైవేలో భారీగా పేలుడు పదార్థాల నిల్వలను పోలీసులు గుర్తించారు. స్థానిక మండల స్థాయి వైకాపా నేతకు చెందిన పరిశ్రమ గిడ్డంగిలో వాటిని నిల్వ చేసినట్లు గుర్తించిన నిఘావిభాగం అధికారులు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు టన్నుల కొద్దీ జిలెటెన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా నేతకు గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉండడంతో గ్రానైట్ వ్యాపారం ముసుగులో వీటిని అక్రమ రవాణా చేస్తున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు పదార్థాల నిల్వకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే రహస్యంగా విచరాన చేస్తున్నట్లు సమాచారం.

## వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

**కడప,ఏప్రిల్19(సాక్ష్యం):** వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెంన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు- వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడికి భార్య ఈశ్వరమ్మతో పాటు- కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీవో జయ భారతి, ఈసీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రసిద్ధ్ కృష్ణ అదిరే ప్రదర్శన



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచులో ప్రసిద్ధ్ కృష్ణ అదిరే ప్రదర్శన చేశాడు. సాధారణంగా అతడు రన్స్ ఎక్కువ ఇచ్చేస్తాడని అంతా అనుకుంటుంటాం. కానీ ఈ సారి అతడు అద్భుతం చేశాడు. తన అద్భుతమైన పేస్, సీమింగ్ బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయకుండా అడ్డుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అతడు 10.20 ఎకానమీతో 4 వికెట్లు తీసి కేవలం 41 పరుగులే సమర్పించుకున్నాడు. తద్వారా ఈ సీజన్ లో తన స్పెల్ లో బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ ను నమోదు చేశాడు. ఈ సీజన్ లో పర్పుల్ క్యాప్ హోల్డర్ గానూ అతడే కొనసాగుతుండటం విశేషం. ఈ మ్యాచులో ప్రసిద్ధ్ కృష్ణ .. ఢిల్లీ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (28)ను ఔట్ చేయడం బాగా ఆకట్టుకుంది. తన అద్భుతమైన యార్కర్ బంతితో రాహుల్ వికెట్ తీశాడు ప్రసిద్ధ్. దీంతో 4.4 ఓవర్ 58 పరుగులు వద్ద ఢిల్లీ తన రెండో వికెట్ ను కోల్పోయింది. ఆ తర్వాత సూపర్ ఫామ్ లో ఉన్న కరుణ్ నాయర్ ను షార్ట్ బాల్ వేసి ఊరించి మరీ పెవిలియన్ కు పంపాడు. దీంతో 8.2 ఓవర్ దగ్గర కరుణ్ నాయర్.. అర్షద్ ఖాన్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఫలితంగా 93 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది ఢిల్లీ. అనంతరం మళ్లీ ఢిల్లీ నాలుగో వికెట్ కోల్పోవడంలో ప్రసిద్ధ్ కృష్ణనే కీలకంగా వ్యవహరించాడు. సిరాజ్ బౌలింగ్ లో స్టబ్స్.. ప్రసిద్ధ్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 17 ఓవర్ లో రెండు వికెట్లు పడగొట్టాడు ప్రసిద్ధ్ కృష్ణ.17.1 ఓవర్ దగ్గర అక్షర్ పటేల్ ను పెవిలియన్ పంపాడు ప్రసిద్ధ్. ఆ వెంటనే 17.2 ఓవర్ వద్ద విప్రరాజ్ నిగమ్ ను కూడా ఔట్ చేశాడు. విప్రరాజ్ వికెట్ కీపర్ జోస్ బట్లర్ కు క్యాచ్ ఇచ్చి డకౌట్ గా వెనుదిరిగాడు. మొత్తంగా ఈ ఇన్నింగ్స్ లో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో అక్షర్ (39), అశుతోష్ శర్మ (37), కరుణ్ నాయర్ (31), ట్రిస్టన్ స్టబ్స్ (31) రాణించారు. కేఎల్ రాహుల్ (28) ఫర్వాలేదనిపించాడు. అభిషేక్ పోరెల్ (18), విప్రాజ్ నిగమ్ (0), డొనోవన్ ఫెరియెరా (1), స్టార్క్( 2 నాటౌట్), కుల్దీప్ (4 నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీయగా.. సిరాజ్, అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ, సాయికిషోర్ తలో వికెట్ తీశారు.

# టోర్నీలో ఐదో విజయాన్ని సాధించిన గుజరాత్

## సమష్టిగా రాణించిన బ్యాటర్లు.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానం

గుజరాత్ అద్భుతం చేసింది. ఐపీఎల్ చరిత్రలో తమ అత్యుత్తమ ఛేదనను చేసింది. తొలిసారి 200ం పరుగుల ఛేదనను పూర్తి చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 7 వికెట్లతో ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ లో శనివారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 203 పరుగులు చేసింది. అక్షర్ పటేల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (39)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ప్రసిధ్ కృష్ణ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేదనను గుజరాత్ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగులు చేసింది. జోస్ బట్లర్ (54 బంతుల్లో 97 నాటౌట్, 11 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. ఈ విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్ ను తిరిగి దక్కించుకుంది. కుల్దీప్ యాదవ్ పొదుపుగా బౌలింగ్ చేసి, ఒక వికెట్ తీశాడు. బ్యాటింగ్ కు అనుకూలమైన వికెట్ పై ఢిల్లీ బ్యాటర్లు సమష్టిగా రాణించాడు. అందరూ తలో చేయి వేయడంతో 200 పరుగుల మార్కును దాటింది. ఆరంభంలో అభిషేక్ పోరెల్ (9 బంతుల్లో 18, 3 ఫోర్లు, 1 సిక్సర్) ధాటిగా ఆడే ప్రయత్నంలో ఔటయ్యాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్ (31), కేఎల్ రాహుల్ (28) వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ వెనుదిరిగిన తర్వాత ట్రిస్టన్ స్టబ్స్ (31), అశుతోష్ శర్మ (37)లతో కలిసి జట్టును ముందుకు నడిపారు. ఇక ఢిల్లీ బ్యాటర్లకు




అద్భుతమైన శుభారంభాలు లభించినప్పటికీ, వాటిని సద్వినియోగం చేసుకోలేదు. చివర్లో కుల్దీప్ యాదవ్ ఆడిన తొలి బౌండరీ కొట్టడంతో 200 పరుగుల మార్కును దాటింది. ఇక మిగతా బౌలర్లలో మహ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ, సాయి కిశోర్ కు తలో వికెట్ దక్కింది. ఛేజింగ్ లో గుజరాత్ కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ శుభమాన్ గిల్ (7) త్వరగానే ఔటయ్యాడు. ఈ దశలో సాయి సుదర్శన్ (36) తో కలిసి బట్లర్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఢిల్లీ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న వీరిద్దరూ చూడముచ్చటైన బౌండరీలు సాధించారు. ఈ క్రమంలో రెండో వికెట్ కు 60 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో సుదర్శన్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన షెర్ఫేన్ రూథర్ ఫర్డ్ (43) తో కలిసి ఇన్నింగ్స్ ను బట్లర్ నిర్మించాడు. రూథర్ ఫర్డ్ ఒక వైపు సపోర్ట్ గా నిలబడినా, బట్లర్ మాత్రం ధాటిగా ఆడాడు. ఈ దశలో 32 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత బట్లర్ ధాటిగా ఆడాడు. ఇక చివర్లో రూథర్ ఫర్డ్ ఔట్ అవడంతో మూడో వికెట్ కు 119 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది, ఆ తర్వాత రాహుల్ తెవాటియా (11 నాటౌట్)తో కలిసి బట్లర్ జట్టుకు విజయ తీరాలకు చేర్చాడు. చివరి ఓవర్ లో విజయానికి 10 పరుగులు అవసరమైన దశలో వరుసగా ఫోర్, సిక్సర్ కొట్టి, తెవాటియా జట్టును విజయతీరాలకు చేర్చాడు.



# లక్నో విజయాల బాట..

## రాయల్స్ పై అద్భుత విజయం

లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయం సాధించింది. శనివారం జైపూర్ లో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్.. రాజస్థాన్ రాయల్స్ పై 2 పరుగులతో విజయం సాధించింది. దీంతో ఐదో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ చివరి దశలో రాయల్స్ ను కట్టడి చేసి, విక్టరీని సొంతం చేసుకుంది. టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ (45 బంతుల్లో 66, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వనిందు హసరంగా రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో 20 ఓవర్లలో 5 వికెట్లకు 178 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (52 బంతుల్లో 74, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుతమైన ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆవేశ్ ఖాన్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. చివరి ఓవర్ ను అద్భుతంగా బౌలింగ్ చేసి, 9 పరుగుల టార్గెట్ ను కాపాడుకున్నాడు. కేవలం6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో లీగ్ లో టాప్-4తో లక్నో నిలిచింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న మిషెల్ మార్ష్ (4) త్వరగా ఔటయ్యాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్ (11), కెప్టెన్ రిషభ్ పంత్ విఫలమైనా.. ఒక ఎండ్ లో మార్క్రమ్ నిలబడ్డాడు. ఆయుష్ బదోనీతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఒక వైపు యాంకర్ ఇన్నింగ్స్ తో మార్క్రమ్ నిలబడగా, బదోని కాస్త వేగంగా ఆడాడు. ఈ దశలో ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జంట.. నాలుగో వికెట్ కు 76 పరుగులు జత చేసింది. ఈ నేపథ్యంలో మార్క్రమ్ 31 బంతుల్లో, బదోని 33 బంతుల్లో ఫిఫ్టీలు పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో10 బంతుల తేడాతో మార్క్రమ్, బదోని ఔటయ్యారు. అయితే చివర్లో అబ్దుల్ సమద్ నాలుగు సిక్సర్లతో చెలరేగడంతో ఆఖరుకు 180 పరుగుల మార్కును దాటింది. ఇక కాస్త భారీ టార్గెట్ ఛేజింగ్ లో రాజస్తాన్ కు చక్కని ఆరంభం దక్కింది. ఈ మ్యాచ్ ద్వారా 14 ఏళ్ల 23 రోజుల వ్యవధిలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. దీంతో ఐపీఎల్లో అరంగేట్రం చేసిన పిన్న వయస్కుడైన ప్లేయర్ గా నిలిచాడు. ఇక సూపర్ ఫామ్ లో ఉన్న యశస్వి జైస్వాల్ అద్భుత ఆరంభాన్నిచ్చాడు. సూర్యవంశీ కూడా చక్కని ఇన్నింగ్స్ ఆడాడు. డెబ్యూ మ్యాచ్ ఆడుతున్నా, ఎలాంటి తడబాటు లేకుండా, 2 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టి సత్తా చాటి, ఓవరాల్ గా 34 పరుగులు చేసి, రాణించాడు. ఈ క్రమంలో 52 బతుల్లోనే 89 పరుగుల తొలి వికెట్ కు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సూర్యవంశీ ఔటైన తర్వాత 31 బంతుల్లోనే జైస్వాల్ ఫిఫ్టీని నమోదు చేశాడు. ఆ తర్వాత రియాన్ పరాగ్ (39) తో కలిసి జైస్వాల్ దాదాపు జట్టుకు విజయాన్ని అందించేందుకు ప్రయత్నించాడు. అయితే కీలకదశలో వీరిద్దరూ ఔట్ కావడం, చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేక, బ్యాటర్లు తేలిపోవడంతో రాయల్స్ చతికిల పడింది. దీంతో మరో ఓటమిని తన ఖాతాలో వేసుకుంది.



# అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్న పాటిదార్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. శుక్రవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 18 బంతుల్లో 23 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక ఫోర్, ఒక సిక్సర్ ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ తో ఐపీఎల్లో అత్యంత వేగంగా వెయ్యి పరుగుల మార్కును దాటిన రెండో భారతీయ ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. కేవలం 30వ ఇన్నింగ్స్ లోనే రజత్ పాటిదార్ ఈ ఘనత సాధించాడు. దీంతో సచిన్ టెండూల్కర్, రుతురాజ్ గైక్వాడ్ (31 ఇన్నింగ్స్) లను అధిగమించి వెయ్యి పరుగుల క్లబ్ లో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే వెయ్యి పరుగులను 35 సగటు, 150కి పైగా స్ట్రైక్ రేట్ తో సాధించి, అత్యంత వేగంగా ఈ మార్కును చేరిన ఇండియన్ బ్యాటర్ గా నిలిచాడు. అందరికంటే మిన్నగా గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ కేవలం 25 ఇన్నింగ్స్ ల్లోనే వెయ్యి పరుగులను సాధించడం విశేషం. మరోవైపు తెలుగు కుర్రాడు ఠాకూర్ తిలక్ వర్మ 33 ఇన్నింగ్స్ లో ఈ మార్కును చేరుకుని ఈ జాబితాలో తన పేరు నమోదు చేసుకున్నాడు. అయితే పంజాబ్ తో మ్యాచ్ రజత్ కు పీడకలను మిగిల్చింది. ఐదు వికెట్లతో ఈ మ్యాచ్ లో ఆర్సీబీ పరాజయం పాలైంది. సొంతగడ్డపై వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం.పంజాబ్ పై ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని రజత్ పాటిదార్ వ్యాఖ్యానించాడు. పిచ్ ఎలాంటిదైనా కనీస ప్రదర్శన చేయాల్సిన అవసరముందని, ఆ విషయంలో తమ బ్యాటింగ్ యూనిట్ విఫలమైందని పేర్కొన్నాడు. పిచ్ ను చాలాసేపు కవర్లతో కప్పి ఉంచారని, అందుకే బౌలర్లకు అనుకూలించిందని, అయినప్పటికీ తమ బ్యాటర్లు మెరుగైన పార్ట్నర్ షిప్ లు నమోదు చేయలేదని పేర్కొన్నాడు. ఇక ఈ మ్యాచ్ లో తమ బౌలర్లు అద్భుతంగా రాణించారని, ఇదో సానుకూల అంశమని పేర్కొన్నాడు. ఇక తాజా ఫలితంలో ఈ టోర్నీలో నాలుగు విజయాలు, మూడు పరాజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఆర్సీబీ నిలిచింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్షంతో కుదించిన ఈ మ్యాచ్ లో నిర్ణీత 14 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 95 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్) సూపర్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, యజ్వేంద్ర చాహల్, హర్ ప్రీత్ బ్రార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను పంజాబ్ కింగ్స్ 12.1 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి, పూర్తి చేసింది. నేహాల్ వధేరా (19 బంతుల్లో 33 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ కు మూడు వికెట్లు దక్కాయి. ఇక సొంతగడ్డపై ఆర్సీబీకి ఇది మూడో ఓటమి కావడం విశేషం. ఆ జట్టు సాధించిన నాలుగు విజయాలు పరాయి గడ్డపై సాధించినవే కావడం గమనార్హం. సొంతగడ్డపై ఇప్పటివరకు ఖాతా తెరవలేదు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ రెండో స్థానానికి ఎగబాకింది. ఇక ఆర్సీబీ తన తర్వాతి మ్యాచ్ ను కూడా పంజాబ్ కింగ్స్ తోనే ముల్లన్ పూర్ లో ఈనెల 20న ఆడుతుంది.



# బ్యాటింగ్ విభాగం విఫలమైంది

## ఆర్సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ తీవ్ర అసంతృప్తి

ఆర్సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ బ్యాటింగ్ విభాగం విఫలమైందని పేర్కొంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణించినా, బ్యాటర్లు తగిన స్థాయిలో స్పందించకపోవడం వల్ల ఓటమి తప్పలేదని అన్నాడు. బెంగళూరులో వరుసగా మూడో ఓటమిని చవిచూసిన ఆర్సిబి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. అభిమానులు జట్టు పుంజుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. మ్యాచ్ ప్రారంభంలో పిచ్ పరిస్థితులు సహజంగా ఆటకు అనుకూలంగా ఉండకపోయినా, బౌలింగ్ యూనిట్ అయితే తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించిందని అన్నారు. కానీ, బ్యాటింగ్ విభాగం తగిన స్థాయిలో సహకరించకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ప్రారంభంలో తక్కువ పరుగులకు వికెట్లు కోల్పోవడం, భాగస్వామ్యాల లోపం వల్ల స్కోరు వేగంగా పెరగలేదని చెప్పారు. పడిక్కల్ ను పక్కన పెట్టిన నిర్ణయం పిచ్ పరిస్థితులపై ఆధారపడి తీసుకున్నదని తెలిపారు. అయినప్పటికీ, వికెట్ అంతగా చెడూగా లేదని, అది కవర్లలో ఎక్కువసేపు ఉండడం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు సహాయపడిందన్నారు. అయినా బౌలర్లు ఎలా బౌలింగ్ చేసినా, బ్యాటర్లు బాధ్యతగా ఆడాల్సిన అవసరం ఉందని పాటిదార్ పేర్కొన్నారు. “బౌలింగ్ యూనిట్ చాలా బాగా రాణించింది. అది పెద్ద సానుకూల అంశం. బ్యాటర్లు కూడా ఉద్దేశ్యంతో ఆడారు, కానీ కొన్ని తప్పులను మేం సరిదిద్దుకోవాల్సి ఉంది,” అంటూ తన జట్టు లోపాలపై స్పందించారు. మ్యాచ్‌లో %=జదీ% టీమ్ 42 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి తీవ్రంగా ఒత్తిడిలో పడింది. టిమ్ డేవిడ్ అర్ధ సెంచరీతో (25 బంతుల్లో 50) కొంత మద్దతు ఇచ్చినా, మొత్తంగా జట్టు కేవలం 95 పరుగులు మాత్రమే చేయగలిగింది. బౌలింగ్ విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 3/14తో అద్భుతంగా రాణించినా, పంజాబ్ కింగ్స్ జట్టు 11 బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది. బెంగళూరులో ఇది ఆర్‌సిబికి వరుసగా మూడో ఓటమిగా నమోదవడం, సొంత మైదానంలో పరాజయాల పరంపర కొనసాగడం అభిమానులను నిరాశపరిచింది. రెండు జట్లు మళ్లీ ఏప్రిల్ 20న ముల్లన్‌పూర్‌లో తలపడనున్న నేపథ్యంలో, %=జదీ% తమ తప్పులను సరిదిద్దుకొని పుంజుకోవాలన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ ఓటమితో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. ప్లే ఆఫ్స్ అవకాశాలు కాస్త క్లిష్టంగా మారుతున్న వేళ, జట్టు కీలక ఆటగాళ్లు బాధ్యతతో ఆడాల్సిన అవసరం మరింత పెరిగింది. కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వం, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల స్పెషల్ ఇన్నింగ్స్‌లు మాత్రమే కాకుండా మిగిలిన బ్యాటర్ల సమిష్టి ప్రదర్శన కూడా కీలకం కానుంది. బౌలింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇస్తున్న నేపథ్యంలో, జట్టు విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ విభాగం ఆధారంగా నిలవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు తమ జట్టు తిరిగి గెలిచే దారిలోకి వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.



# ఇళయరాజా సంగీతానికి పాట రాయడం నాకు దొరికిన అద్భుతమైన అవకాశం

## 'షష్టిపూర్తి' టీజర్ విడుదల కార్యక్రమంలో కీరవాణి!

రూపేష్, ఆకాంక్షా సింగ్ హీరో, హీరోయిన్లుగా, 'లేడీస్ టైలర్' కపుల్ రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం'షష్టిపూర్తి'. ఈ సినిమాకి వున్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ఈ చిత్రానికి విశ్వవిఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం శనివారం నాడు హైదరాబాద్‌లోని ఆర్.కె. సినీ మాక్స్.లో జరిగింది. సంగీత దర్శకుడు ఇళయరాజా, ఈ చిత్రంలోని 'ఏదో ఏదేదో'అంటూ సాగే ఒక పాటకు లిరిక్స్ అందించిన మరో సంగీత దర్శకుడు కీరవాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'షష్టిపూర్తి' మూవీ టీజర్ 'మేస్ట్రో' ఇళయరాజా చేతుల మీదుగా విడుదలైంది.

దర్శకుడు పవన్ ప్రభ, డీఓపీ రామ్, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, ఎడిటర్ కార్తీక్ శ్రీనివాస్, గీత రచయిత చైతన్య ప్రసాద్, రూపేష్, ఆకాంక్షాసింగ్, కీరవాణి, రాజేంద్రప్రసాద్, ఇళయరాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భగా సినిమాటోగ్రాఫర్ రామ్ మాట్లాడుతూ, ''ఇలాంటి లెజండరీస్‌తో వర్క్ చేయడం చాలా గొప్ప అవకాశంగా భావిస్తున్నాను'' అన్నారు.

గీత రచయిత చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ, ''ఈ షష్టిపూర్తి సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, కీరవాణి గారికి చాలా పాటలు రాశాను. నాకు మిగిలిపోయిన ఆశ ఇళయరాజా గారికి ఒక్క పాటైనా రాయాలని. నాకు మూడు పాటలు రాసే అవకాశం నాకు ఈ సినిమా ఇచ్చారు. ఈ సినిమా రూపొందించడంలో పవన్ ప్రభ, రూపేష్ అద్భుతమైన కృషి చేశారు. ఈ సినిమాకి కీరవాణి పాట రాశారు. అది ఒక అద్భుతంలా జరిగింది. మేం చెప్పిన 20 నిమిషాల్లోనే అద్భుతమైన పాట రాశారు. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, ''ఇంత గొప్ప వారు నా సినిమాకి పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. నేను అదృష్టవంతుడిని'' అన్నారు.

కథానాయిక ఆకాంక్షాసింగ్ మాట్లాడుతూ, ''నాకు ఈ సినిమా చాలా గొప్ప అనుభవం. ఇంత గొప్పవారితో వేదిక పంచుకోవడం, వారు సినిమాకి పని చేయడం నా అదృష్టం. నవరసభరితమైన ఈ సినిమా మాకు గర్వకారణంగా నిలుస్తుంది'' అన్నారు.

కళా దర్శకుడు తోట తరణి మాట్లాడుతూ, యూనిట్ బాగా పనిచేశారు. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. ఈ సినిమాకి పనిచేయడం నాకు చాలా నచ్చిందని అన్నారు.

కథనాయకుడు, నిర్మాత రూపేష్ మాట్లాడుతూ, ''ఇంత పెద్ద దిగ్గజాలతో పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. అందరికీ కృతజ్ఞతలు'' అన్నారు.

కీరవాణి మాట్లాడుతూ, ''ఈ సినిమాలో రాజా సార్ ట్యూన్‌కి నేను రాసిన పల్లవి 'ఏదో ఏ జన్మలోదో ఈ పరిచయం.. నీదో, నీవల్ల నాదో ఈ పరవశం. రాగం నీదై, పల్లవి నాదై చరణం, చరణం కలిసిన వేళ పయనాలు ఏ హిమాలయాలకో ' అనే పాట రాశాను. సాధారణంగా డైరెక్టర్ సిట్యుయేషన్ చెప్పినప్పుడు ఆ కథకి, ఆ పాత్రలకి తగినట్టుగా పాట రాయడం జరుగుతూ వుంటుంది. ఈ సినిమాలో నేను రాసిన పాట ఈ సినిమాలోని సందర్భంతోపాటు, నా జీవితానికి కూడా సంబంధించింది. నేను కేవీ మహదేవన్ గారి వీరాభిమానిని. ఆయన పాటలంటే చాలా ఇష్టం. ఆయన చేసిన పాటలన్నీ నాకు తెలుసు. అలాంటి పరిస్థితుల్లో నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో 'యుగంధర్' సినిమాలోని ఒకపాటలో ఒక వయొలిన్ బిట్ విని నేను ఇళయరాజా గారి సంగీతానికి అభిమానిగా మారాను. ఆ తర్వాత చాలా సంవత్సరాల తర్వాత నేను మద్రాసు వెళ్ళినప్పుడు, ఇళయరాజా గారి ఇల్లుని ఆరాధనా భావంతో చూసేవాడిని. 'అన్వేషణ' సినిమాలో 'కీరవాణి' అంటూ సాగే పాట వుంది. విజయేంద్ర ప్రసాద్ గారు ఆ పాట నాకు వినిపించి, ఇలా చేయగలవా అన్నారు. అద్భుతమైన ఆ పాట నాకు నేను ఈ స్థాయిలో చేయగలనా అని భయం కలిగించింది. చాలా సంవత్సరాల తర్వాత



చక్రవర్తి గారి దగ్గర పరిచేసేటప్పుడు వేటూరి గారు ఇళయరాజా గారిని కలిసే భాగ్యం కలిసింది. ఇలా క్రమంగా ఆయనకు దగ్గర అవుతూ వుండగా, 'అనుమానాస్పదం' అనే సినిమా ఆడియో ఫంక్షన్‌కి నేను అతిథిగా వెళ్ళే అవకాశం కలిగింది.. ఆ తర్వాత ఎన్నోసార్లు ఆయనను కలిసే భాగ్యం కలిగింది. నా కెరీర్‌లో మొదట్లో రెండేళ్ళపాటు ఇళయరాజా గారి ప్రభావంతో సంగీతం చేశాను. ఇళయరాజా గారి సంగీతానికి పాడాలని అనుకున్నాను. కానీ, ఆ అవకాశం రాలేదు. కానీ ఆయన సంగీతానికి పాట రాసే అవకాశం వచ్చింది. ఆయన పక్కన కూర్చునే అవకాశం కూడా వచ్చింది. ఈ సినిమాలో నేను రాసిన సినిమాలో పాటగా మాత్రమే కాకుండా ఆయనతో నాకున్న పరిచయాన్ని ప్రతిఫలించేలా వుంటుంది. ఈ సినిమాలో పాట రాసే అవకాశం నాకు ఇప్పించిన రూపేష్, పవన్‌కి, వారికి వారధిగా నిలిచిన చైతన్య ప్రసాద్‌కి కృతజ్ఞతలు'' అన్నారు.

రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ''నేను ఇళయరాజా గారిని స్వామి అని పిలిచేవాడిని. తన సంగీతంతోనే చాలామందిని హీరోలని చేసింది ఇళయరాజా సంగీతం. 'ప్రేమించు పెళ్ళాడు'కి ఆయన మొదట నా సినిమాకి సంగీతాన్ని అందించారు. 'ప్రేమించు పెళ్ళాడు' తర్వాత ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్న నాకు 'లేడీస్ టైలర్' ప్రాణం పోసింది. ఆ సినిమా ఆడకపోతే ఆత్మహత్య చేసుకునేవాడినేమో. ఇళయరాజా సంగీతం వల్లే ఆ సినిమా హిట్టయింది. 'లేడీస్ టైలర్' డబుల్ పాజిటివ్ చూసిన ఇళయరాజా నన్ను తీసుకొస్తేనే రీ-రికార్డింగ్ చేస్తానని అన్నారు. అప్పుడు నేనే షూటింగ్‌లో గాయపడి వున్నప్పటికీ, అలాగే ఇళయరాజా గారి దగ్గరకి వెళ్ళాను. నన్ను మొదటిసారి చూసిన ఇళయరాజా నన్ను 'రా' అని పిలిచారు. చాలా బాగా నటించావు అన్నారు. నీ యాక్టింగా, నా రీ-రికార్డింగా తేల్చుకుందాం అని, నన్ను థియేటర్లోనే కూర్చోపెట్టి రీ రికార్డింగ్ చేశారు. అలాంటి మా 'స్వామి' ఇంతకాలానికి నా సినిమాకి సంగీతాన్ని అందించడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. కీరవాణి గారు పాట రాశారంటేనే ఈ సినిమా ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. కీరవాణి గారితో కూడా నాకు ఎంతో అనుబంధం వుంది. ఆయన వందవ సినిమా నా 'రాంబంటు'. నేను నిజ జీవితంలో 'షష్టిపూర్తి' చేసుకోలేదు. నాకు నట జీవితంలో 'షష్టిపూర్తి' వచ్చింది. చక్కటి కథతో రూపొందిన సినిమా ఇది. ఇందులో నేను అద్భుతమైన పాత్ర చేశాను. ఈ సినిమా పెయింటింగ్ వేసినట్టు వుంటుంది. అది పద్మశ్రీ తోట తరణి, కెమెరామన్ రామ్ ప్రతిభ. తెలుగు సినిమాకి కావలసిన అన్ని విలువలూ వున్న సినిమా ఇది'' అన్నారు. ఈ సందర్భంగా ఇళయరాజా పాదాలకు రాజేంద్రప్రసాద్ నమస్కరించారు.

సంగీత దర్శకుడు ఇళయరాజా మాట్లాడుతూ, ''ఈ ఏజ్‌లో కూడా ఇలా సంగీతం చేస్తున్నారే అంటున్నాడు రాజేంద్రప్రసాద్.. ఈ ఏజ్‌లో సంగీతం చేయకూడదా? ఎలా చేస్తున్నారే అంటే పర్లేదు.. ఇలా చేస్తున్నారేంటి అంటున్నారు... చేయకూడదా రాజేంద్రప సాద్.. వీడు మావాడే.. వీడు వంశీ.. ఇలా ఒక గ్రూప్ వుండేది. వాళ్ళందరూ నా నా కంపోజింగ్ రూమ్ ముందు గలాటా చేసేవారు. నేను ఇక్కడకి వచ్చింది మాట్లాడ్డానికి కాదు. మాట్లాడానికి ఏమీ లేదు. ఈ సినిమాకి నేను చేసిన వర్క్ మీరు విన్నారు... వినబోతున్నారు.. వింటూనే వుంటారు.. ఆ నమ్మకం వుంది. కీరవాణి రాసిన పాట పల్లవి వినిపించినప్పుడు, కీరవాణి తన మనసులో నామీద వున్న ఆత్మ బంధాన్ని రాశారని నాకు అర్థమైంది. నా మీద వున్న అభిమానం కీరవాణిలో ఎప్పుడూ మారలేదు.
సంగీత దర్శకుడు అవడానికి ముందు, సంగీత దర్శకుడిగా పాపులర్ అయిన తర్వాత కూడా ఆయనకు నా మీద అభిమానం అలాగే వుంది. దేవుడు ఈ సినిమాకి, ఈ సినిమాకి పనిచేసిన అందరికీ ఆశీస్సులు అందించాలి. లాంగ్ లైఫ్ ఫేమ్ ఇవ్వాలని కోరుకుంటున్నాను'' అన్నారు. మీరు చేసిన వేలాది పాటల్లో మీకు బాగా నచ్చిన పాట ఏది అని అడిగితే, 'ఒకటా.. రెండా... నేను నాకు ఎంత సంగీతం తెలుసన్నది ముఖ్యం కాదు.. సంగీతమే నాకు గురించి తెలుసుకుంది. నాలోంచి సంగీతం ఎలా వస్తోందో నాకు తెలియదు. ఆ సంగతి తెలిసిన మరుక్షణం లోనే నేను సంగీతాన్ని ఆపేస్తాను... నాకు నాలోంచి సంగీతం ఎలా వస్తోందో నాకు ఎప్పటికీ తెలియకూడదని దేవుడిని కోరుకుంటున్నాను. నేను ఆడియో రిలీజ్ ఫంక్షన్లలో పాల్గొనేది చాలా తక్కువ. 'షష్టిపూర్తి' సినిమా ద్వారా కొత్తవాళ్ళు, మొదటి ప్రయత్నంచేస్తున్నారు. వారిని ప్రోత్సహించాలనే ఇక్కడకి వచ్చాను. ఈ సినిమా చేస్తున్న కొత్తవారిని ప్రోత్సహించడానికే వచ్చాను'' అన్నారు. ఈ సందర్భంగా ఇళయరాజాకి భారతరత్న రావాలన్న ఆకాంక్షను ఈ కార్యక్రమంలో పలువురు వ్యక్తం చేశారు.

## బ్లైండ్ స్పాట్' సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. ఆడియన్స్ కి డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర

నవీన్ చంద్ర, రాకేష్ వర్మ, రామకృష్ణ వీరపనేని, మ్యాంగో మాస్ మీడియా బ్లైండ్ స్పాట్ ట్రైలర్ లాంచ్

వరుస ప్రాజెక్ట్స్ తో బిజీగా వున్న వెరీ ట్యాలెంటెడ్ నవీన్ చంద్ర 'బ్లైండ్ స్పాట్' అనే మరో ఎక్సయిటింగ్ మూవీతో వస్తున్నారు. రాకేష్ వర్మ దర్శకత్వంలో మ్యాంగో మాస్ మీడియా బ్యానర్ పై రామ కృష్ణ వీరపనేని నిర్మించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ అంచనాలను క్రమంగా పెంచుతోంది. నిర్మాతలు ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈరోజు లాంచ్ చేశారు.

ట్రైలర్ ఒక థ్రిల్లింగ్ సన్నివేశంతో ప్రారంభమవుతుంది. పనిమనిషి తన భుజాలపై ఒక బిడ్డతో బెడ్‌రూమ్‌లోకి వెళుతుంది. ఓ మహిళ నిర్జీవంగా ఉరి వేసుకున్న దృశ్యం చూసి భయపడుతుంది. పవర్ ఫుల్ పోలీసు ఆఫీసర్ వచ్చి కేసుని పరిశీలిస్తాడు. ఇది ఆత్మహత్య కాదు హత్యని చెబుతాడు. తరువాత ప్రతి పాత్ర సిక్రెట్ కలిగి వుంటుంది. నిజమైన హంతకుడు ఎవరు? అనే క్యురియాసిటీని క్రియేట్ చేస్తూ చాలా ఎక్సయిటింగ్ ప్రజెంట్ చేశారు.

దర్శకుడు రాకేష్ వర్మ ట్రైలర్‌ను తొలి ఫ్రేమ్ నుంచే ఉత్కంఠను పెంచుతూ, ప్రేక్షకులను ఆద్యంతం థ్రిల్ లో ఉంచారు. నవీన్ చంద్ర తన పాత్రకు ఇంటెన్స్ అండ్ డెప్త్ యాడ్ చేసి సూపర్బ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో రాశి సింగ్, అలీ రెజా, రవివర్మ , గాయత్రి భార్గవి కీలక పాత్రలో కనిపిస్తున్నారు.

దర్శన్ ఎం అంబట్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌తో ప్రత్యేకంగా నిలుస్తుండగా, శ్రీ రామ్ మద్దూరి గ్రిప్పింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టెన్షన్ ని పెంచుతుంది. ఎడిటర్ సత్య జి కట్ గ్రిప్పింగ్ గా వుంది. ట్రైలర్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేయడంతో బ్లైండ్ స్పాట్ మంచి అంచనాలతో విడుదలకు సిద్ధమవుతోంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. రాకేష్ లాంటి డైరెక్టర్స్ ఇంకా ముందుకు రావాలి. తను చెప్పిన కథ చాలా గమ్మత్తుగా ఉంది. తను కథ చెప్పినప్పుడే సీట్ ఎడ్జ్ కూర్చున్న ఫీలింగ్ కలిగింది. ఈ స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. రాశి చాలా ఇంటెన్స్ క్యారెక్టర్



చేసింది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఇంత బాగా రావడానికి కారణం సినిమాలో యాక్టర్స్. వీళ్లంతా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో నా క్యారెక్టర్ కూడా అద్భుతంగా ఎలివేట్ అయింది. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. కథను నమ్మి ఒక్కొక్క సినిమా చేసుకుంటూ ముందుకు వస్తున్నాను. ఎప్పటిలాగే మీ సపోర్టు ఉండాలని కోరుకుంటున్నాను. ఇది చాలా మంచి థ్రిల్లర్. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం. ఈ సినిమా పోస్టర్లో ఒక క్లూ ఉంది. అది కనిపెట్టి నాకు మెసేజ్ చేస్తే వాళ్లతో కలిసి నేను సినిమా చూస్తాను. రాకేష్ ఆలోచన నన్ను కట్టిపడేసింది. ఈ సినిమా కోసం మా టీమ్ అంతా డే అండ్ నైట్ హార్డ్ వర్క్ చేసింది. రాకేష్ ఒక ఛాలెంజ్ గా తీసుకుని ఈ సినిమా చేశాడు. ఈ సినిమా మిస్ అవ్వకండి. చాలా మంచి థ్రిల్లర్ ఇది' అన్నారు.

హీరోయిన్ రాశి సింగ్ మాట్లాడుతూ .. అందరికీ నమస్కారం. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్. ఫస్ట్ డే నుంచే చాలా డిఫికల్ట్ సీన్స్ పెట్టారు. రాకేష్ పర్ఫార్మెన్స్ విషయంలో చాలా పర్టికులర్. ఈ సినిమా అంతా నా క్యారెక్టర్ క్రై చేస్తూనే ఉంటుంది. డైరెక్టర్ చాలా క్లారిటీతో ఈ సినిమా తీశారు. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ పెట్టాను. నా ఫేవరెట్ జోనర్ ట్రైలర్ లో వస్తున్న సినిమా ఇది. నవీన్ చంద్ర గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. ఆయన నాకు చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. ఈ సినిమా రిలీజ్ కోసం చాలా ఎక్సైటింగ్ గా ఎదురు చూస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు

డైరెక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నవీన్ చంద్ర గారు వన్ ఆఫ్ ది ఫైనెస్ట్ యాక్టర్. ఆయన ఎప్పుడూ క్యారెక్టర్ లోనే ఉంటారు మా సినిమా అంతా ఒక సింగల్ నైట్ లో జరుగుతుంది ఆ కంటిన్యూటిని అర్థం చేసుకోవడం చాలా యీజ్ తో పెర్ఫార్మ్ చేశారు. ఆయన ప్రతి ఆర్టిస్టుతో చాలా సపోర్టివ్ గా ఉంటారు. చాలా ఇన్వాల్వ్మెంట్ తో వర్క్ చేస్తారు. రాశి సింగ్ గ్లిజరిన్ లేకుండా కన్నీళ్లు తెచ్చుకునే నటి. ఈ సినిమాల్లో తన క్యారెక్టర్ కి రెండు వేరియేషన్స్ ఉన్నాయి. ఈ రెండు వేరియేషన్స్ ని అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. గాయత్రి గారు ఇందులో చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

గాయత్రి భార్గవి మాట్లాడుతూ... రాకేష్ చాలా క్లియర్ విజన్ తో ఈ సినిమా తీశాడు. నవీన్ చంద్ర గారితో కలిసి యాక్ట్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పని చేసిన అందరి నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నాను . ఈ సినిమాలో చాలా కొత్త రోల్ లో కనిపిస్తాను. తప్పకుండా మీ అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను'అన్నారు

యాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. ఈ సినిమాలో మంచి పర్ఫార్మెన్స్ స్కోప్ వుండే క్యారెక్టర్ చేశాను నవీన్ చంద్ర తో కలిసి యాక్ట్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. తను ఫైనెస్ట్ యాక్టర్. రాశి చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చింది. రాకేష్ చాలా క్లియర్ విజన్ తో ఈ సినిమా తీశాడు. ఈ సినిమా మీ అందరిని అలరిస్తుందని కోరుకుంటున్నాను'అన్నారు.

## అక్కడికక్కడే దులుపుకుని వచ్చేసేలాగా కాకుండా.. నాలుగైదు రోజులపాటు మాట్లాడుకునేలా చేసిన సినిమా సారంగపాణి జాతకం

### – దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ

వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ - శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా రూపా కొడవాయూర్, కీలక పాత్రల్లో వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, సాయి శ్రీనివాస్ వడ్లమాని తదితరులు నటించారు. సినిమాటోగ్రాఫర్‌గా పీజీ విందా, మ్యూజిక్ డైరెక్టర్‌గా వివేక్ సాగర్, ఎడిటర్‌గా వెంకటేశ్ కే మార్తాండ్ బాధ్యతలను నిర్వర్తించారు. ఇటీవల ఆవిష్కరించిన మూవీ ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తున్నది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మీడియాతో మాట్లాడారు.

**చాలా రోజుల తర్వాత జంధ్యాల, ఈవీవీ గార్ల మాదిరిగా ఒక పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాన్ని తీసుకొస్తున్నారు.. ఇదంతా ఎలా కుదిరింది?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: ఒకప్పుడు తెలుగులో సంవత్సరానికి కనీసం ఐదారు పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రాలు వచ్చేవి. ఇప్పుడు వాటి సంఖ్య తగ్గింది. ఎక్కువ యాక్షన్ వైపే వెళ్తున్నాము. ఒకటి రెండు కామెడీ చిత్రాలు వస్తున్నప్పటికీ.. కథ, క్యారెక్టర్ డిపెండెడ్ హ్యూమర్ కాకుండా కేవలం రెండు మూడు సీన్లకు కామెడీని పరిమితం చేస్తున్నారు. అలా కాకుండా ఒక కథ ఆధారంగా చేయాలనే కోరిక గత ఐదారు ఏళ్లుగా ఉంది. ఒక రఫ్ ఐడియా కూడా ఉంది. ఇక యశోద సినిమా తర్వాత ఒక రోజు నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గారు ` సమ్మోహనం చేసి ఐదేళ్లు అయిపోయాయి. మళ్ళీ మనం ఒక సినిమా చేద్దామని ` నాతో అన్నారు. అప్పుడే నా దగ్గర ఉన్న ఐడియా గురించి చెప్పాను. ఆయనకు కూడా బాగా నచ్చింది. సినిమా చేద్దామన్నారు. కరెక్ట్ గా అదే సమయంలో నేను ప్రియదర్శి నటించిన ` బలగం ` అనే సినిమా చూశాను. ఆ తర్వాత ` సేవ్ ద టైగర్స్ ` అనే వెబ్ సిరీస్, ఆహా కోసం అతను చేసిన ` మెయిల్ ` అనే సినిమా చేశాను. అవన్నీ చూసాక దర్శి తో ఒక హ్యూమరస్ సినిమా చేయొచ్చని నాకు అనిపించింది. దర్శికి కాల్ చేసి విషయం చెప్పగా.. తప్పకుండా చేస్తా సార్ అని చెప్పడం జరిగింది. 2023 నవంబర్ లో సినిమా చేద్దామని నిర్ణయించుకున్న తర్వాత పనులన్నీ టక టక జరిగిపోయాయి. 2024 మార్చిలో షూటింగ్ స్టార్ట్ చేశాము.



**సారంగపాణి జాతకం ఎలా ఉండబోతుంది?**

సాధారణంగా కామెడీ అనగానే ఒక స్టాండర్డ్ బంచ్ ఆఫ్ కమెడియన్స్ ఉంటారు. అలా కాకుండా ఈ సినిమాలో అందరూ అంతకు ముందు వేయనటువంటి కొత్త పాత్రలను చేశారు. ఇదొక ఫుల్ ఫ్లెడ్జ్ లైట్ హార్టెడ్ ఫన్ ఫిల్మ్. సమ్మర్ లో సరదాగా సినిమాకు వెళ్లి చూసి నవ్వుకుంటూ అక్కడికక్కడే దులుపుకుని వచ్చేసేలాగా కాకుండా.. ఇంటికి వెళ్లాక కూడా నాలుగైదు రోజుల పాటు పాత్రలు, డైలాగ్స్ గురించి మాట్లాడుకునేలా ఉండాలి అనుకుని తీసిన సినిమా ఇది. అలాగే నాకు చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది. సాధారణంగా ప్రతి సినిమాతో ప్రతి దర్శకుడికి ఎంతోకొంత అసంతృప్తి ఉంటుంది. అంటే టెక్నికల్ గానో, బడ్జెట్ పరంగానో.. అనుకున్నట్లుగా సినిమా రాలేదని భావిస్తుంటారు. అలా చాలా తక్కువ అసంతృప్తి ఉన్న సినిమా ఇది. మ్యాగ్జిమం అనుకున్నట్లుగా సినిమాను తీయగలిగాను.

మంచి నటులు దొరికారు.. వ్యక్తిగతంగా ` సారంగపాణి జాతకం ` సినిమాతో చాలా సంతోషంగా ఉన్నాను.

**ఈ సబ్జెక్ట్ లో చూసుకుంటే అండర్ లైనింగ్ ఎలిమెంట్ ` జాతకం ` . మీరు జాతకాలను ఎంతవరకు నమ్ముతారు..? ఈ సబ్జెక్ట్ కోసం మీరు చేసిన హోమ్ వర్క్ ఏంటి..?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: సబ్జెక్ట్ ఏదైనా హోమ్ వర్క్ అయితే కచ్చితంగా చేయాలి. అయితే జాతకాల విషయంలో నేను మధ్యంగా ఉన్నాను. ఎందుకంటే నాకు చెప్పినవి కొన్ని జరిగాయి.. కొన్ని జరగలేదు. 2016 జూన్ లో ` జెంటిల్ మాన్ ` సినిమా విడుదలైంది. సరిగ్గా వారం రోజులు ముందు నాకు మేజర్ యాక్సిడెంట్ జరిగింది. కానీ ఈ విషయం మీడియాకు తెలియదు. అయితే ఆ యాక్సిడెంట్ గురించి సరిగ్గా వన్ ఇయర్ క్రితం అంటే 2015లోనే ఒకాయన నన్ను హెచ్చరించారు. ఆయన నాకు స్నేహితుడు. ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ కానప్పటికీ.. ఆయనకు చేతులు చూడటం బాగా ఇష్టం. ఒకరోజు నా చేయి చూసి ` మీకు డ్రైవర్ ఉన్నారా? ` అని అడిగారు. నేను డ్రైవర్ ఉన్నాడని చెప్పాను. ` 2016 మే నుంచి ఆగస్టు మధ్యలో డ్రైవర్ లేకుండా ప్రయాణించకండి ` అని ఆయన చెప్పారు. ఎందుకు అని ప్రశ్నించగా.. ఏదో జాగ్రత్త చెప్తున్నాను అన్నారు. తర్వాత నేను ఆ విషయాన్ని మర్చిపోయాను. సరిగ్గా 2016 జూలైలో నాకు యాక్సిడెంట్ జరిగింది. అప్పుడు ఆయన మాటలు గుర్తొచ్చి మీకెలా ఇది ముందే తెలుసు అని అడిగాను. కొన్ని ఇండికేషన్స్ ఉంటాయి.. వాటి ద్వారానే చెప్పానని ఆయన అన్నారు.

ఆ తర్వాత ఒకాయన నా జాతకచక్రం మొత్తం వేసి.. ` సినిమాలపై ఇంట్రెస్ట్ అంటున్నారు కదా! అయితే మీకు 32 ఏళ్ళు వచ్చేవరకు మీ ఫస్ట్ సినిమా తీయలేరు ` అని చెప్పారు. సరిగ్గా నేను నా 32 ఏళ్ళ వయసులోనే తొలి సినిమా తీశాను. అలాంటివి కొన్ని జరిగాయి. అవి కాకుండా కొన్ని అడపాదడపా చెప్పినవి జరగలేదు. సో జాతకాలను నమ్ముతారా? నమ్మరా? అని అడిగితే.. నేను ఇంకా స్టడీ చేసే ప్రాసెస్ లోనే ఉన్నానని చెబుతాను. అయితే ఈ సినిమాలో నేను నమ్మకాన్ని ప్రశ్నించడం లేదు. ఏ నమ్మకాన్ని అయినా మీరు నమ్మకోవచ్చు. అది దేవుడు అవొచ్చు .. వాస్తు అవొచ్చు.. జాతకం అవొచ్చు. కానీ నమ్మకం మూఢ నమ్మకం అయినప్పుడు మనిషిని బలహీనగా మార్చేస్తుంది. మామూలు నమ్మకం మనిషిని బలవంతుడిని చేస్తే.. మూఢనమ్మకం బలహీనుడిని చేస్తుంది. అప్పుడు ఆ మనిషి పిచ్చిపిచ్చి గా ప్రవర్తించడం స్టార్ట్ చేస్తాడు. తన జీవితంతో పాటు తన చుట్టూ ఉన్నవారి జీవితాలను సైతం అస్తవ్యస్తం చేస్తాడు. అలా జరిగినప్పుడు ఎంత గందరగోళం ఏర్పడుతుంది అనేదాన్ని కామికల్ వేలో ప్రెసెంట్ చేశాము. ఈ సినిమాలో సూక్తులు, ఉపన్యాసాలు ఉండవు. దేనికైనా లిమిట్ ఉండాలి.. అది నమ్మకానికి కూడా వర్తిస్తుంది. నమ్మకం మనకు బలాన్ని ఇచ్చే విధంగా ఉండాలి.. కానీ పిచ్చోడ్ని చేయకూడదు. అదే నేను ఈ కథ ద్వారా చెప్పాలి అనుకున్నాను. ఈ చిత్రంలో ప్రతి పాత్ర కొత్తగా ఉంటుంది. ఆటోమొబైల్స్ లో హీరో దర్శి, హీరో ఫ్రెండ్ వెన్నెల కిషోర్ పని చేస్తారు. ఒకరు సేల్స్ మెన్.. మరొకరు సేల్స్ సర్వీసింగ్ కన్సల్టెంట్. కిషోర్ మాట్లాడే అన్ని మాటలు ఆటోమొబైల్స్ రిఫరెన్స్‌లోనే ఉంటాయి. అలా ప్రతి పాత్రకు ఒక క్యారెక్టరైజేషన్ ఉంటుంది. ప్రతి పాత్ర గుర్తుండాలని వీలైనంత వరకు ఇంట్రెస్టింగ్‌గానే క్రియేట్ చేయడం జరిగింది. అలాగే ఎవరి నమ్మకాలను వ్యక్తిగతంగా హేళన చేయకుండా చూపించాము.

**ఈ విషయంలో ఒకప్పటితో పోలిస్తే ఇప్పటి క్రియేటివ్ ఫ్రీడమ్ కి ఎక్స్ట్రా కేర్ యాడ్ అయినట్లుందా సార్..?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: అంత ప్రమాదకర కంటెంట్ ఈ సినిమాలో లేదు. అయినా కూడా చాలా కేర్ తీసుకున్నాను. నా ఉద్దేశం అనవరమైన కంట్రవర్సీ రేకెత్తించడం కాదు. నమ్మకం అనేది వ్యక్తిగతం.. మీకున్న నమ్మకాన్ని పదిమంది జీవితాలను చిన్నాభిన్నం చేసేలా నమ్మొద్దు అన్నదే నా ఐడియా. ఆ పాయింట్ నే కామెడీగా చూపించాము. దానిపై కూడా ఎవరైనా వచ్చి గొడవ చేస్తే ఏం చేయలేము. జాతకాలన్ని మూఢనమ్మకాలు.. నమ్మేవాళ్లందరూ దద్దమ్మలు అని నేను అనడం లేదు. ఎందుకంటే నాకే కొన్ని జరిగాయి.. కొన్ని జరగలేదు. అందుకే నేను నా సినిమాలో జ్యోతిష్యులను కామెడియన్స్ గా కాకుండా సీరియస్‌గానే చూపించాను.

**ఈ సినిమాలో హీరో జాతకాలు చెబుతారా? లేక జాతకాలను నమ్ముతాడా?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: ఈ చిత్రంలో హీరో జాతకాలను నమ్ముతాడు. జ్యోతిష్యం అంటేనే ఒక విచిత్రమైన కల్ట్ సైన్స్. పంచాంగం ఓపెన్ చేస్తే ఎన్ని డీటైల్స్ ఉంటాయో. అటువంటి దాన్ని బోగస్ అని అనలేము. నా ఐడియా అనేది ప్రశ్నించడం కాదు.. దుమ్మెత్తిపోయడం కాదు. నమ్మడం, నమ్మకపోవడం మీఇష్టం.. కానీ ఇలా చేస్తే కష్టాలు వస్తాయని ఆడియెన్స్ కు చెప్పడమే ముఖ్య ఉద్దేశం.

**టీజర్ చూస్తే జాతకాలు రిలేటెడ్‌గా అనిపించింది.. కానీ ట్రైలర్ చూశాక సినిమా ఇంకా ఏదో సస్పెన్స్ ఉందనిపించింది.. దీనిపై మీరేమంటారు..?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: ఈ సినిమాను క్రైమ్ కామెడీ అని అనొచ్చు. అంటే కుటుంబం మొత్తం కలిసి చూసే క్రైమ్ కామెడీ అన్నమాట. ఎటువంటి హింస లేకపోయినా.. ఒక క్రిమినల్ ఎలిమెంట్ అనేది ఉంటుంది. ఆ ఎలిమెంట్ ను కారు షాప్ లో చిన్న ఉద్యోగం చేసుకునే ఒక మధ్య తరగతి హీరో ఎలా హ్యాండిల్ చేశాడు అనే అంశం నుంచి కామెడీ జనరేట్ అవుతుంది. ఆస్ట్రాలజికల్ క్రైమ్ కామెడీ అని కూడా అనొచ్చు(నవ్వులు).

**2004లో ` గ్రహణం ` సినిమాతో డైరెక్టర్ గా మీ జర్నీని స్టార్ట్ చేశారు. ఈ 20 ఇయర్స్ లో అప్పటికి, ఇప్పటికి మీరు గ్రహించిన డిఫరెన్స్ ఏంటి సార్..?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: ప్రధానమైన మార్పు అటెన్షన్ స్పాన్. ఇప్పుడు తెరకి మనుషులకు మధ్య వేరే వస్తువులు లేస్తున్నాయి. సినిమాకు వెళ్ళామంటే హీరో ఇంట్రడక్షన్ సీన్ కే ఒక 50 ఫోన్లు గాల్లోకి లేస్తున్నాయి. ఒకప్పుడు సినిమాకు వెళ్లామంటే లైట్స్ అన్ని ఆఫ్ అయిపోయేవి. ఆ సినిమా ప్రపంచంలోకి మనం వెళ్లిపోయేవాళ్ళం. ఇప్పుడు తెరకి మనిషికి మధ్య కొత్త ప్రపంచం ఏర్పడింది. ఆడియన్స్ సెల్ ఫోన్ ను పాకెట్ లో నుంచి తీయకుండా ఏం చేయాలి అన్నదే ప్రస్తుతం ఫిల్మ్ మేకర్స్ ముందు ఉన్న బిగ్గెస్ట్ ఛాలెంజ్. అలా అని సినిమాను ఫాస్ట్ గా కట్ చేసినంత మాత్రాన సినిమా చూడరు. ఏదో విధంగా ఎంగేజ్ చేయాలి. ప్రేమమ్, ప్రేమలో ఇవన్నీ ఫాస్ట్ మూవింగ్ సినిమాలు కావు.. అయినా కూడా బాగా ఆడాయి. కాబట్టి ఎమోషనల్ గా ఏదో ఒకటి కనెక్ట్ అయితేనే జనాలు సినిమాలు చూస్తారు. లేదంటే ఇంట్లోనే రిల్స్, ఓటీటీలో మలయాళం సినిమాలో చూసుకుంటారు. ఒకప్పుడు కాలక్షేపం కోసమే సినిమాలు చూసేవారు. కానీ ఇప్పుడు కచ్చితంగా ఎమోషనల్ ఎక్స్పీరియన్స్ కోసమే సినిమాలు చూస్తున్నారు.

**మీరు కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు మన తెలుగు సినీ పరిశ్రమకు మంచి దర్శకుడు దొరికాడని అంతా అనుకున్నారు. ప్రారంభంలో అంత మంచి చిత్రాలను మీరు తీశారు. కానీ ఇప్పుడు ఎందుకు ఇంద్రగంటి స్ట్రగుల్ అవుతున్నారు?**

ఇంద్రగంటి మోహన కృష్ణ: పరిస్థితుల ప్రభావం వల్ల సెన్సిబిలిటీని మ్యాచ్ చేసుకోవడానికి కొంత స్ట్రగుల్ ఉంటుంది. తరం మారుతున్నప్పుడు, ఆలోచనా ధోరణి మారుతున్నప్పుడు అడ్జస్ట్ అవ్వడానికి కొంత సమయం పడుతుంది. కోవిడ్ తర్వాత నేను చాలా కన్ఫ్యూషన్ లో పడిపోయాను. ` వి ` అనే సినిమా డైరెక్టర్ ఓటీటీలో వచ్చేసింది. అది హిట్టా? కాదా? అనేది పక్కన పెడితే నిర్మాతకు డబ్బులు వచ్చాయి. ` ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి ` మొత్తం ఫుల్ మెస్ అయిపోయిడిలే అయిపోయింది. అప్పుడు కూర్చుని ఆలోచించాను.. ప్రేక్షకులే నా బలం. నేను ఎంజాయ్ చేస్తూ ప్రేక్షకులను అనందపరచగలిగే జోనర్ కామెడీ. నా గత చిత్రాల్లోనూ హ్యూమర్ ఉంది. కానీ ఈసారి కామెడీతో నాటితరం, నేటితరం ప్రేక్షకులు మెప్పించగలగాలి. ఇక ప్రతిసారి గెలవలేము. నాన్ స్టాప్ సక్సెస్ అనేది ఎందులోనూ ఉండదు. అది ఒక భ్రమ మాత్రమే. అయినా కూడా మనం ట్రై చేస్తూనే ఉండాలి.

**శ్రీదేవీ మూవీస్‌లోను, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్‌తో ఇది మూడో సినిమా. మీకు ఎలాంటి సహకారం లభించింది?**

గతంలో రెండు విజయవంతమైన సినిమాలు మా కాంబినేషన్‌లో వచ్చాయి. మా ఇద్దరి మధ్య దర్శకుడు, నిర్మాతకు ఉండాల్సిన అవగాహన చక్కగా కుదిరింది. ఈ సినిమా విషయంలో ఆయన పూర్తిగా సహకారం అందించారు. ఈ సినిమా తీసిన తర్వాత నాకు ఎలాంటి అసంతృప్తి కలుగలేదు. నేను అనుకొన్నట్టుగా, నాకు నచ్చినట్టు సినిమా తీశాను. అందుకు శివలెంక కృష్ణప్రసాద్ గారికి సినిమా పట్ల ఉన్న అభిరుచి కారణం.

**సారంగపాణి జాతకం సినిమా ఎందుకు చూడాలంటే?**

ఇటీవల కాలంలో యాక్షన్, మితిమీరిన హింసతో సినిమాలు వస్తున్నాయి. ఈ మధ్య పూర్తి వినోదభరిత చిత్రం రాలేదు. అన్ని వయసుల వారు, అన్ని వర్గాలు వారి హ్యాపీగా, ఆహ్లాదకంగా ఫ్యామిలీ మెంబర్స్ అందరూ కలిసి చూసే సినిమా. వినోదంతోపాటు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756